
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | సోమవారం 27 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక :93 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



## చొరబాటుదారులను బహిష్కరిస్తాం!

- మమత, కాంగ్రెస్ హయాంలో ఉగ్రవాదులకు బిర్యానీలు తినిపించారు
- మే 5 తర్వాత చొరబాటుదారులను ఏరివేస్తాం
- కనికరం లేకుండా గూండాల ఆటకట్టిస్తాం
- బంగాల్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా హెచ్చరికలు

2

# రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత





- పరిష్కారంపై సాయంత్రంలోగా నివేదిక ఇవ్వాలన్న చంద్రబాబు
- పెట్రోల్, డీజిల్ కొరతతో బంకుల మూసివేతపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్యానిక్ కొనుగోళ్లతో ఒక్కసారిగా 50 శాతంపైగా పెరిగిన డిమాండ్
- ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం

**అమరావతి**

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సరఫరా కొరతతో బంకుల మూసివేతపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. ముంబై నుంచి ఉదయం అమరావతికి బయలుదేరే ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు ఉన్నతాధికారులతో సీఎం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాల వారీగా ప్రస్తుత పరిస్థితిని అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 4,510 పెట్రోల్ బంకులు ఉండగా పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా దాదాపు 421 బంకులు మూతపడ్డాయని తెలిపారు. సరఫరా గతం కంటే 10 శాతం పెరిగినా ప్యానిక్ కొనుగోళ్ల కారణంగా అనేక బంకుల్లో రద్దీ కనిపిస్తోందని అధికారులు తెలిపారు. సాధారణ రోజుల్లో రోజుకు 6,330 కిలో లీటర్ల పెట్రోల్, 9,048 కిలో లీటర్ల డీజిల్ అమ్మకాలు జరుగుతాయని వివరించారు. కొరత ఉందనే ఆందోళనతో - మిగతా3లో



## డీజిల్, పెట్రోల్ కొరత లేదు

- చిన్నపాటి లోపాలు వల్లే బంకులు మూతపడుతున్నాయి
- రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదన్న మంత్రి నాదెండ్ల
- ఇంధన నిల్వలు, సరఫరా తీరుపై ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సుదీర్ఘంగా సమీక్షించిన మంత్రి
- ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని స్పష్టం

## మహిళలపై అత్యాచారాలకు పాల్పడే దుర్మార్గులను శిక్షిస్తాం



- మహా జంగిల్ రాజ్ నుంచి విముక్తి కల్పిస్తాం
- బంగాల్‌లో నేతలు 'మా'ను ఏడిపించారు
- మహిళలను హింసించే గూండాలకు అండగా నిలుస్తున్నారు
- మోదీ విమర్శలు

2

## తప్పుడు సాక్ష్యం చెప్పకపోతే చంపి శవాలు మాయం చేస్తా

- అనంతబాబు రిమాండ్ రిపోర్టులో విస్తుపోయే నిజాలు
- అనంతబాబు సాక్షులను బెదిరించారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు వెల్లడి
- తప్పుడు సాక్ష్యం చెప్పకుంటే చంపి శవాలు మాయం చేస్తానని బెదిరింపులు
- సాక్షులకు రూ.లక్ష చొప్పున ఇచ్చి ప్రలోభాలకు గురి చేసినట్లు వెల్లడి



**అమరావతి**

తప్పుడు సాక్ష్యం చెప్పకపోతే చంపి శవాలు మాయం చేస్తానని డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు సాక్షులను ఎమ్మెల్సీ అనంతబాబు బెదిరించారని రిమాండ్ రిపోర్టులో వెల్లడైంది. సాక్షులకు డబ్బులిచ్చి తప్పుడు సాక్ష్యం చెప్పించడం ద్వారా శిక్ష నుంచి తప్పించుకోవాలని కుట్ర పన్నారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో స్పష్టం చేశారు. అనంతబాబును అరెస్టు చేయకుంటే పారిపోయే అవకాశం ఉందని - మిగతా3లో

## దీదీ రాజ్యంలో ప్రజాస్వామ్యం ఖూనీ



- రాష్ట్రంలో ఉన్నది ప్రజాస్వామ్యం కాదు
- తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) గూండారాజ్ నడుస్తోంది
- బెంగాల్‌లో ప్రజాస్వామ్యం కనుమరుగైంది
- కేవలం టీఎంసీ గూండాల రాజ్యమే నడుస్తోంది

# ప్రపంచం చూపు విశాఖ వైపు

- ఇంకొన్ని గంటల్లో 'గూగుల్ మెగా డేటా సెంటర్'కు శంకుస్థాపన
- విశాఖలో గూగుల్ మెగా డేటా సెంటర్, ఏఐ హబ్
- ఈ నెల 28న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు
- గూగుల్ డేటా సెంటర్ రాకతో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన విశాఖ



**అమరావతి**

ఉక్కు నగరం విశాఖ ఏఐ స్థావరంగా రూపాంతరం చెందే ఘడియలు సమీపిస్తున్నాయి. ఐటీ స్థావరాలుగా వెలుగొందుతున్న హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి మహానగరాల సరసన మన విశాఖను చేర్చే శుభ ముహూర్తం ఇంకొన్ని గంటల్లోనే సాకారం కానుంది. ప్రతిష్ఠాత్మక గూగుల్ సంస్థ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద, అత్యాధునిక మెగా డేటా సెంటర్, ఏఐ హబ్‌కు సీఎం చంద్రబాబు మరో రెండ్రోజుల్లో భూమి పూజ చేయనున్నారు. ఈ మెగా ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు ప్రపంచమంతా విశాఖ వైపు చూసేలా చేసింది. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఈ సుందర సాగరతీర నగరంలో పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గుచూపుతున్నాయి. ఐటీ, సెమీకండక్టర్ రంగాల్లో భారీగా పెట్టుబడులు రానున్నాయి. ఉపాధి అవకాశాల కల్పతరువుగా విశాఖ మారనుంది. - మిగతా3లో




## ఆ ఏడుగురు ఎంపీలపై అనర్హత వేటు వేయండి

- రాజ్యసభ ఛైర్మన్‌ను కోరిన ఆప్
- ఆప్‌ను వీడిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలు
- వారిపై అనర్హత వేటు వేయాలని రాజ్యసభ ఛైర్మన్‌ను కోరిన ఆమ్ ఆద్మీ

## టోల్ గేట్ సిబ్బందిపై ఎమ్మెల్యే అనుచరుల దాడి

- సీఎం చంద్రబాబు ఆగ్రహం
- టోల్ గేట్ సిబ్బందిపై ఎమ్మెల్యే అనుచరుల దాడిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం
- సురేంద్రబాబు అనుచరులపై కేసులు నమోదు చేయాలని ఆదేశం
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిని ఉపేక్షించొద్దని స్పష్టం





## టేకాఫ్ అవుతుండగా స్విస్ విమానంలో మంటలు


- ఎమర్జెన్సీ ప్రకటించిన ఢిల్లీ ఎయిర్‌పోర్ట్
- ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో స్విస్ విమానం టేకాఫ్ అవుతుండగా ప్రమాదం
- ఒక్కసారిగా చెలరేగిన మంటలు
- ఎమర్జెన్సీ స్లైడ్స్ ద్వారా ప్రయాణికులను కిందకు దించిన సిబ్బంది

## జనగణనలో ప్రతీ పౌరుడు పాల్గొనాలి

- తొలిసారిగా క్రిటికాలిటీ దశకు 'కల్పకం' న్యూక్లియర్ రియాక్టర్
- ఇదొక చారిత్రక మైలురాయి: ప్రధాని మోదీ
- సెల్ఫ్ ఎన్యుమరేషన్‌తో సమయం ఆదా
- బ్రెజిల్ జున్ను పోటీల్లో భారత్ విజయాలు భేష్
- మన్ కీ బాత్ 133వ ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ



# చొరబాటుదారులను బహిష్కరిస్తాం!



బంగాల్ రెండో దశ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాడియాలో మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా టీఎంసీ, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. గతంలో బంగాల్‌లో మమతా బెనర్జీ, కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాలు ఉగ్రవాదుల పట్ల మెతక వైఖరి అవలంబించాయని ఆరోపించారు. కానీ 2014లో మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి సర్జికల్?, ఎయిర్ స్ట్రైక్స్ లాంటి చర్యలతో ఉగ్రదాడులకు నిర్ణయాత్మకమైన సమాధానం ఇచ్చిందని అన్నారు. "మమతా బెనర్జీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదులకు బిర్యానీలు తినిపించేవారు. 2014లో మోదీ సర్కార్ అధికారంలోకి వచ్చాక, ఉరీలో దాడి జరిగితే మేము సర్జికల్ స్ట్రైక్ చేశాం. పుల్వామాలో దాడి జరిగితే ఎయిర్ స్ట్రైక్ నిర్వహించాం. పహల్గాంలో దాడి చేసినప్పుడు, నేరుగా పాక్? గడ్డపైకి వెళ్లి ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను తుదముట్టించాం. ప్రధాని మోదీ ఈ దేశాన్ని ఉగ్రవాదం నుంచి విముక్తి చేశారు."

**చొరబాటుదారులను బహిష్కరిస్తాం!**

బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అక్రమ చొరబాటుదారులను గుర్తించి, వారిని బహిష్కరిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. "ప్రధాని మోదీ ఈ దేశాన్ని నక్సలిజం నుంచి విముక్తం చేశారు. ఇప్పుడు బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురండి. మేము చొరబాటుదారులను ఒక్కొక్కరిగా ఏరిపారేస్తాం. చొరబాటుదారుల పేర్లను ఎందుకు తొలగిస్తున్నారని దీదీ అడుగుతున్నారు? దీదీ మీ సమయం ముగిసింది. మే 4వ తేదీన బీజేపీ ప్రభుత్వం రానుంది. బీజేపీ ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత, మేము ఓటర్ల జాబితా నుంచి చొరబాడుదారులను తొలగించడమే కాకుండా, బంగాల్ గడ్డ నుంచి వారిని ఏరిపారేస్తాం."

**టీఎంసీని తుడిచిపెట్టేశారు!**

నాడియా జిల్లాలోని టెహట్టాలో జరిగిన బహిరంగ సభలో అమిత్ షా, మమతా బెనర్జీ సర్కార్‌పై విమర్శల జల్లు కురిపించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశలోనే ఓటర్లు మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని తుడిచిపెట్టేశారని వ్యాఖ్యానించారు. ఏప్రిల్ 23న జరిగిన మొదటి దశ ఎన్నికల్లోనే బీజేపీ 110 సీట్లను గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'బంగాల్ బాధ్యతలు బీజేపీ చేపడితే ఇక్కడ కొనసాగుతున్న గూండా రాజ్యం, సిండికేట్? రాజ్?లకు ముగింపు లభిస్తుంది. ఓటు వేసేందుకు బయటకు రావడానికి ఎవరూ భయపడకండి. ఎన్నికల సంఘం తగిన ఏర్పాట్లు చేసింది. మిమ్మల్ని ఓటు వేయకుండా ఆపడం ఎవరి వల్లా కాదు' అని అమిత్? షా ఓటర్లకు పిలుపునిచ్చారు. అయితే ఈ సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరైనప్పటికీ, అకస్మాత్తుగా భారీ వర్షం కురవడంతో, అమిత్? షా తన ప్రసంగాన్ని మధ్యలోనే ముగించాల్సి వచ్చింది.

సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరైనప్పటికీ, అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షం కారణంగా ఈ సీనియర్ బీజేపీ నేత తన ప్రసంగాన్ని మధ్యలోనే ముగించాల్సి వచ్చింది

**గూండాల పనిపడతాం!**

అంతకు ముందు, అంటే శనివారం టోలీగంజ్?లో అమిత్? షా భారీ రోడ్? షో నిర్వహించారు. ఆ సందర్భంగా బంగాల్? ఎన్నికల సమయంలో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడానికి ప్రయత్నిస్తే, టీఎంసీ గూండాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అమిత్ షా హెచ్చరించారు. "నేను ఇప్పుడు గూండాలకు హెచ్చరిస్తున్నా. ఏప్రిల్ 29న మీ ఇళ్ల నుంచి బయటకు రావద్దు. లేకపోతే మే 5వ తేదీ తర్వాత మీపై కనికరం ఉండదు. ఏప్రిల్ 29న ఉదయం 7 గంటలకు తల్లులు, సోదరీమణులు, యువకులు అందరూ పోలింగ్ బూత్?లకు చేరుకుని కమలం గుర్తుపై బటన్? నొక్కాలని నేను కోరుతున్నాను" అని అన్నారు. కాగా, ఎన్నికల కమిషన్ గణాంకాల ప్రకారం, గురువారం ముగిసిన మొదటి దశ బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా 91.78 శాతం ఓటింగ్ నమోదైంది. ఇక రెండో దశ పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుండగా, ఓట్ల లెక్కింపు మే 4న జరగనుంది.

# మహిళలపై అత్యాచారాలకు పాల్పడే దుర్మార్గులను శిక్షిస్తాం



మహిళలపై అత్యాచారాలు, హింసకు పాల్పడే దుర్మార్గులను మే 4 తర్వాత అధికారంలోకి వచ్చే బంగాల్‌లోని బీజేపీ ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బంగాల్‌లోని బోంగావ్‌లో రెండో విడత పోలింగ్‌కు మోదీ ప్రచారం నిర్వహించారు. సందేశ్‌ఖాలీ బాధితురాలికి, ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలి తల్లికి బీజేపీ టికెట్లు కేటాయించిందని ఈ సందర్భంగా మోదీ గుర్తుచేశారు. ఈ నిర్ణయం ద్వారా బంగాల్ మహిళల పట్ల బీజేపీకి ఉన్న నిబద్ధత స్పష్టమైందని వ్యాఖ్యానించారు. టీఎంసీ ప్రభుత్వం బంగాల్ మహిళలను హింసించే గూండాలకు అండగా నిలుస్తోందని, ఇకపై దీనిని ప్రజలు సహించబోరన్నారు. టీఎంసీ సృష్టించిన మహా జంగల్ రాజ్ నుంచి బీజేపీ విముక్తి కల్పిస్తుందన్నారు. బంగాల్ ఎన్నికల మొదటి దశలోనే టీఎంసీ అహంకారం బద్దలైందని, రెండో దశ ఎన్నికలు బీజేపీ విజయాన్ని ఖాయం చేస్తాయని మోదీ జోస్యం చెప్పారు. అంతేకాదు 'మా, మాటి, మనుష్' (తల్లి, నేల, ప్రజలు) అనే నినాదానికి టీఎంసీ తూట్లు పొడిచిందని మోదీ ఆరోపించారు. రాష్ట్రాన్ని జంగిల్ రాజ్ నుంచి విముక్తి చేసేందుకు తమ బీజేపీ పార్టీకి ఓటు వేయాలని బంగాల్ ప్రజలను కోరారు.

బంగాల్ రెండో దశ పోలింగ్ కోసం ఎన్నికల ప్రచారం చేస్తున్న మోదీ, విజయ్ సంకల్ప్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలమైన ఫలితాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికార టీఎంసీపై విమర్శల వర్షం కురిపించారు. "టీఎంసీ ఇక్కడ తల్లులను ఏడిపించింది. మాతృభూమిని సిండికెట్లు, చొరబాటుదారులకు అప్పగించింది. సామాన్య ప్రజలను బహిష్కరణకు గురయ్యేలా చేసింది" అని ఆయన మండిపడ్డారు. "మొదటి దశలో బంగాల్ కమాల్ కర్ దియా (అద్భుతం చేసింది). ఏప్రిల్ 29న జరగనున్న చివరి దశ ఎన్నికల్లో కూడా అదే తరహా మద్దతు తెలపాలని నేను ఓటర్లను కోరుతున్నాను. ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ అహంకారం అణగిపోయింది. ఇప్పుడు రెండో దశలో బీజేపీ చారిత్రాత్మక విజయం ఖాయం కానుంది. బంగాల్ ఎన్నికలు చివరి దశకు చేరుకున్నాయి. 15 ఏళ్ల క్రితం 'మా, మాటి, మనుష్'? నినాదంతో టీఎంసీ అధికారంలోకి వచ్చింది. కానీ ఇప్పుడు వారు ఆ మాటలు కూడా పలకడం లేదు. ఎందుకు? ఒకవేళ ఆ నినాదాన్ని గుర్తుచేసుకుంటే, వారి పాపాలు బయటపడతా యని వారికి తెలుసు. టీఎంసీ క్రూరత్వం వల్ల తల్లులు కన్నీరు పెడుతున్నారు. ఇక్కడి నేల చొరబాటుదారుల పరమైపోయిం ది. స్థానిక ప్రజలు సొంత నేల నుంచి వెలివేయబడ్డారు."

**జంగిల్ రాజ్ నుంచి విముక్తి**

బంగాల్‌ను టీఎంసీ జంగిల్ రాజ్ నుంచి బీజేపీ విముక్తి చేస్తుందని మోదీ పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ నినాదాన్ని ప్రజలకు గుర్తు చేస్తూ, "బంగాల్ వద్ద అన్నీ ఉన్నాయి. ఇక్కడి ప్రజలకు అపారమైన సామర్థ్యం ఉంది. అందుకే బంగాల్ మళ్లీ దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రం కాగలదు. 'మీరు నాకు రక్తం ఇవ్వండి. నేను మీకు స్వేచ్ఛను ఇస్తాను' అన్న నేతాజీ పిలుపును గుర్తుంచుకోవాలి. ఆయన పిలుపునకు స్పందించి దేశ ప్రజలు సర్వస్వం త్యాగం చేశారు. అదే విధంగా ఈ రోజు బంగాల్?కు మీ నుంచి కేవలం ఒక ఓటు కావాలి. మాకు మీ దీవెనెలతో సహా ఓటు అందించండి. మిమ్మల్ని మేము టీఎంసీ పాలన నుంచి విముక్తి చేస్తాం" అని మోదీ పేర్కొన్నారు.

**రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్న టీఎంసీ**

బంగాల్ పారిశ్రామిక వృద్ధిని టీఎంసీ అడ్డుకుందని, అవినీతి, సిండికేట్ రాజ్యానికి తెరలేపిందని మోదీ ఆరోపించారు. "టీఎంసీ జంగిల్ రాజ్‌తో ఒక అల్పస్థాయి మంత్రి లేదా గూండా కూడా తానే సర్వస్వం అని భావించే పరిస్థితి వచ్చింది. 24 పరగణాలు, హూగ్లీ నదీ పరివాహక ప్రాంతాలు ఒకప్పుడు పరిశ్రమలకు నిలయాలుగా ఉండేవి. కానీ నేడు అక్కడి మిల్లులు మూతపడుతున్నాయి. బ్రిటీష్ కాలం నాటి ఫ్యాక్టరీలు కూడా మూతపడ్డాయి. కేవలం సిండికేట్, లంచగొండితనంతో నడిచే ఒకే ఒక వ్యాపారం అక్కడ సాగుతోంది" అని ఆయన ఆరోపించారు. కాగా, ఎన్నికల కమిషన్ గణాంకాల ప్రకారం, గురువారం ముగిసిన మొదటి దశ బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో 91.78 శాతం పోలింగ్ నమోదైంది. ఇక రెండో దశ పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుంది. మే 4న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# జనగణనలో ప్రతీ పౌరుడు పాల్గొనాలి



భారత్‌లోనే తొలిసారిగా తమిళనాడులోని కల్పకంలో ఉన్న ఫాస్ట్ బ్రీడర్ న్యూక్లియర్ రియాక్టర్ క్రిటికాలిటీ దశకు చేరడం చారిత్రక మైలురాయి అని ప్రధాని మోదీ కొనియాడారు. ఈ ఘన విజయాన్ని సాధించడం ద్వారా భారత అణు శాస్త్రవేత్తలు దేశానికి కీర్తిని సాధించి పెట్టారని ప్రశంసించారు. ఫాస్ట్ బ్రీడర్ న్యూక్లియర్ రియాక్టర్‌ను తొలిసారిగా క్రిటికాలిటీ దశకు చేర్చడంలో భాగమైన శాస్త్రవేత్తలు సహా ప్రతీ ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు. దేశ ప్రజల జీవితాలను మెరుగుపర్చేందుకు, సులభతరం చేసేందుకు శాస్త్రవేత్తలు చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమన్నారు. ఆదివారం రోజు మన్ కీ బాత్ 133వ ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ ఈవివరాలను వెల్లడించారు.

**పూర్తిగా స్వదేశీ టెక్నాలజీతో రియాక్టర్**

కొన్ని రోజుల క్రితమే (ఏప్రిల్ 6న) కల్పకంలోని న్యూక్లియర్ రియాక్టర్ పూర్తిస్థాయిలో స్వయంగా పని చేయడం మొదలుపెట్టిందని ప్రధాని మోదీ చెప్పారు. ఆ న్యూక్లియర్ రియాక్టర్‌ను పూర్తిగా స్వదేశీ టెక్నాలజీతోనే తయారు చేయడం అనేది పెద్ద విషయమన్నారు. ఇంధన రంగంలో దేశం సాధించిన ఈ విజయం వికసిత భారత్ లక్ష్యానికి కొత్త శక్తిని అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2024 మార్చిలో కల్పకంలో రియాక్టర్ లోడింగ్ దశను నేరుగా వీక్షించే గొప్ప అవకాశం తనకు లభించిందని మోదీ తెలిపారు. భారతదేశ పౌర అణు ఇంధన కార్యక్రమం సాధిస్తున్న విజయాల కారణంగా దేశ పారిశ్రామిక, ఇంధన, ఆరోగ్య రంగాల వికాసానికి ఊతం లభిస్తోందని పేర్కొన్నారు. దీనివల్ల రైతులు, ఆధునిక ఆవిష్కర్తలకూ చేదోడు లభిస్తోందన్నారు. భారతదేశ వికాసంతో సైన్సుకు బలమైన సంబంధం ఉందని మోదీ చెప్పారు. ఈ విజన్‌తోనే భారత శాస్త్రవేత్తలు అంతరిక్ష కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. వారి చొరవల ఫలితంగా అంతరిక్ష కార్యక్రమం సైతం భారతదేశ నిర్మాణానికి గణనీయంగా దోహదపడుతోందని తెలిపారు.

**పవన విద్యుత్ రంగంలో ప్రధాన మైలురాయి**

పవన విద్యుత్ అనేది భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కంటికి కనిపించని ఈ పవన శక్తే భారత్‌ను మున్ముందుకు నడిపిస్తోందని తెలిపారు. పవన విద్యుత్ రంగంలో భారత్ ఇటీవలే ఒక ప్రధాన మైలురాయిని సాధించిందని, దేశ పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 56 గిగావాట్లు దాటిందన్నారు. కేవలం గత ఏడాది వ్యవధిలోనే దేశ పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం మరో 6 గిగావాట్లు పెరిగిందని మోదీ చెప్పారు. పర్యావరణ పరిరక్షణ కోసమే కాకుండా, భారత వికాసం, భవిష్యత్తు అవసరాల కోసం సౌర, పవన విద్యుత్‌లు చాలా అవసరమన్నారు. వాటిని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.

**జనగణనలో ప్రతీ పౌరుడు పాల్గొనాలి**

"ప్రస్తుతం దేశంలో జరుగుతున్న జన గణన-2027 అనేది కేవలం ప్రభుత్వం పని కాదు. అది దేశ పౌరులందరి బాధ్యత. అందరూ చొరవ చూపి ఇందులో భాగస్వాములు కావాలి. జనగణనలో ప్రజలు అందించే సమాచారాన్ని చాలా సురక్షితంగా, విశ్వసనీయంగా దాచి పెడతారు. అందరూ పాల్గొని జనగణనను విజయవంతం చేయాలి. భారత్‌లో జరుగుతున్న జనగణన కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్దది. పూర్తిగా డిజిటల్‌గానే దేశ ప్రజల సమాచారాన్ని ఎన్యుమరేటర్లు నమోదు చేస్తారు. ప్రజలు అందించే సమాచారాన్ని ఎన్యుమరేటర్లు అక్కడికక్కడే ప్రత్యేక మొబైల్ యాప్‌లో నిక్షిప్తం చేస్తారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు కూడా ఈసారి అవకాశాన్ని ఇచ్చారు. ప్రజలు తమకు తామే వివరాలను సెన్సస్ పోర్టల్‌లో నమోదు చేయొచ్చు. క్షేత్రస్థాయి ఎన్యుమరేషన్ మొదలుకావడానికి ముందు, 15 రోజుల పాటు ప్రజలు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవచ్చు. ఈ ప్రక్రియను పూర్తి చేసే వారికి మొబైల్ లేదా ఈమెయిల్ ద్వారా ఒక ప్రత్యేక ఐడీని పంపిస్తారు. ఇళ్లకు ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు, ఈ ఐడీని చూపిస్తే సరిపోతుంది. దీనివల్ల సమయం ఆదా అవుతుంది. ఇప్పటివరకు పలు రాష్ట్రాల్లో 1.2 కోట్ల కుటుంబాలు గృహ గణనకు సమాచారాన్ని అందించాయి" అని ప్రధాని మోదీ తెలిపారు.

**ఒక వెదురు ఉత్పత్తిని కొనండి**

"భారతదేశంలో వెదురు రంగంలో ఎంతోమంది పనిచేస్తున్నారు. కళాత్మక వెదురు ఉత్పత్తుల తయారీకి వాళ్లంతా శ్రమిస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజలు ఈ రంగంపై ఎక్కువగా ఆధారపడ్డారు. వారిని ప్రోత్సహించేందుకు మీరంతా కనీసం ఒక వెదురు ఉత్పత్తిని కొనండి. దీన్ని మీరు ఎవరికైనా గిఫ్టుగా ఇచ్చుకోవచ్చు. వెదురు ఉత్పత్తుల సేల్స్ పెరిగితే ఈ రంగంలో పనిచేస్తున్న వారి ఆత్మస్థైర్యం పెరుగుతుంది" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

**బ్రెజిల్ జున్ను పోటీల్లో భారత్ విజయాలు భేష్**

బ్రెజిల్‌లో జరిగిన అంతర్జాతీయ జున్ను పోటీల్లో రెండు భారతీయ బ్రాండ్‌లు విజయాలను సాధించడాన్ని ప్రధాని మోదీ కొనియాడారు. ఈ విజయం భారతదేశ డైరీ రంగానికి చాలా ముఖ్యమైందని చెప్పారు. ఇప్పుడు భారతదేశ రుచి యావత్ ప్రపంచంలోని ప్లేట్లలోకి చేరుతోందన్నారు. భారతదేశ సంప్రదాయ జున్ను ఫ్లేవర్లు ప్రస్తుతం కొత్తరూపుతో ప్రపంచం మొత్తం వ్యాపిస్తున్నాయని ఆయన తెలిపారు.

**చిలీలో భారతీయుడి బౌద్ధ ప్రచారం**

"త్వరలోనే జరగనున్న బుద్ధ పూర్ణిమ సందర్భంగా దేశ ప్రజలకు నేను ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మే నెల ఈ శుభప్రదమైన పండుగతోనే ప్రారంభమవుతోంది. గౌతమ బుద్ధుడి బోధనలు ఏ కాల పరిస్థితుల్లోనైనా మానవ జీవితాలకు వర్తిస్తాయి. ఒత్తిడులు, పోరాటాలు, సవాళ్లతో కూడిన ఈ కాలంలో బుద్ధుడి సందేశం మానవత్వానికి సరైన దిశను చూపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో బుద్ధుడి బోధనలు అందరికీ ఎంతో ముఖ్యమైనవిగా మారాయి. శాంతి అనేది మనతోనే ఆరంభం అవుతుందని బుద్ధుడు చెప్పారు. మనిషి తనపై తాను గెలవడమే గొప్ప విజయమని ఆయన బోధించారు. భారత్‌లోని లడఖ్‌లో జన్మించిన ద్రుబ్‌పోన్ ఓట్జెర్ రిన్‌పోచె ఇప్పుడు చిలీ దేశంలో బుద్ధుడి బోధనలను వ్యాప్తి చేస్తున్నారు. ఓట్జెర్ చొరవతో చిలీలోని కోచిగువాజ్ లోయలో బౌద్ధ స్థూపాన్ని నిర్మించారు. అక్కడ ప్రజలకు మెడిటేషన్‌ను నేర్పిస్తున్నారు. కర్ణాటకలోని 100కుపైగా ఎకరాల్లోని అడవుల్లో కర్మ అనే బౌద్ధ ఆశ్రమం ఉంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## 'ఆ ఏడుగురు ఎంపీలపై అనర్హత వేటు వేయండి'

తమ పార్టీని వీడి ఇటీవలే బీజేపీలో చేరిన ఏడుగురు రాజ్యసభ సభ్యులపై అనర్హత వేటు వేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీ సంజయ్ సింగ్ రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు పిటిషన్ సమర్పించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, ఆ ఏడుగురు ఎంపీల చర్య పార్టీ ఫిరాయింపు నిరోధక చట్ట నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. అందుకే వారి సభ్యత్వాన్ని పార్టీ ఫిరాయింపు చట్టం కింద రద్దు చేయాలని కోరినట్లు తెలిపారు. గత శుక్రవారం ఆప్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ తన సిద్ధాంతాలు, విలువలు, నైతికత నుంచి పక్కకు తప్పిందని ఆరోపిస్తూ రాఘవ్ చడ్డా, అశోక్ మిత్తల్, సందీప్ పాఠక్, హర్భజన్ సింగ్, రాజేంద్ర గుప్త, విక్రమ్ సాహ్నీ, స్వాతి మలివాల్ పార్టీని వీడారు. అంతేకాదు ఆ వెంటనే బీజేపీలో చేరారు. బీజేపీలో తాము చేరడాన్ని సమర్థించుకుంటూ రాఘవ్ చడాఢ కీలక వ్యాఖ్యలు చేశారు. "రాజ్యాంగం ప్రకారం, ఒక పార్టీలోని మొత్తం ఎంపీలలో మూడింట రెండు వంతుల మంది సభ్యులు వేరే పార్టీలో చేరితే, అది విలీనం కిందకు వస్తుంది. రాజ్యసభలో ఆప్ పార్టీకి మొత్తం 10 మంది ఎంపీలు ఉన్నారు. వారిలో ఏకంగా ఏడుగురు బీజేపీలో చేరారు. కనుక ఇది విలీనం కిందకు వస్తుంది" అని అన్నారు.

**పంజాబ్ ప్రజలను చడ్డా వంచించారు!**

అయితే చడాఢ సహా ఆరుగురు ఎంపీలు పార్టీ ఫిరాయించడంపై ఆప్ నేత సంజయ్ సింగ్ మండిపడ్డారు. ఈ ఫిరాయింపు ప్రజల తీర్పును, ముఖ్యంగా పంజాబ్ ప్రజలను వంచించడమేనని ఆరోపించారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. ఎందుకంటే ఆప్‌ను వీడిన ఏడుగురు ఎంపీలలో ఆరుగురు పంజాబ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నవారే కావడం గమనార్హం. కాగా, ఈ అంశంపై తాము సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్‌తో సహా పలువురు రాజ్యాంగ నిపుణులను సంప్రదించామని సంజయ్ సింగ్ అన్నారు. పార్టీ ఫిరాయించిన సదరు ఎంపీలు చట్టం ప్రకారం అనర్హతకు గురవుతారని వాళ్లు చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. "ఈ సభ్యులు ఆప్ ద్వారా ఎన్నికై, ఆపై పార్టీని వీడి మరో పార్టీలో చేరారు. ఇది పంజాబ్ ప్రజలకు, భారత రాజ్యాంగానికి చేస్తున్న ద్రోహం" అని సంజయ్ సింగ్ విమర్శించారు.

**ఎంపీలకు నిరసన సెగ**

మరోవైపు పార్టీ వీడిన ఎంపీలకు నిరసన సెగలు తగులుతున్నాయి. జలంధర్‌లోని హర్భజన్ సింగ్ నివాసం వెలుపల ఆప్ కార్యకర్తలు నిరసన చేపట్టారు. రాజ్యసభలో ఆప్ ఎంపీగా కూడా వ్యవహరించిన ఈ మాజీ క్రికెటర్, ఇటీవల బీజేపీలో చేరారు.

**బీజేపీలోకి ఆప్ ఎమ్మెల్యేలు!**

మరోవైపు పంజాబ్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు కూడా బీజేపీలో చేరే అవకాశం ఉందన్న ప్రచారాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ తోసిపుచ్చింది. అందులో ఏ మాత్రం వాస్తవం లేదని ఆ పార్టీ సీనియర్ నేత సంజయ్‌సింగ్ అన్నారు. బీజేపీతోపాటు ఆ పార్టీలో చేరిన ఏడుగురు ఎంపీలు ఇలాంటి తప్పుడు ప్రచారం చేసే అవకాశం ఉందన్నారు. ఇది గందరగోళం సృష్టించటం తప్ప మరొకటి కాదని సంజయ్‌సింగ్ చెప్పారు. "వదంతులు, అసత్య ప్రచారాలు బీజేపీ, రాఘవ్ చడ్డా, ఇతరుల ద్వారా జరిగే అవకాశం ఉంది. మొత్తం పంజాప్‌లో వారిపై వ్యతిరేకత ఉంది. వారికి వ్యతిరేకంగా ప్రజలు రోడ్లపైకి వచ్చి నినాదాలు చేస్తున్నారు. పార్టీకి, పంజాబ్‌కు ద్రోహం చేశారని ప్రజలు భావిస్తున్నారు. మరో విషయం ఏమంటే వారి సభ్యత్వం రద్దుకానుంది. అలాంటి వారి వెంట ఏ ఎమ్మెల్యే వెళ్తారు."

**ఆప్ నాయకత్వం ఆత్మ పరిశీలన చేసుకోవాలి!**

పలువురు ఆప్ నేతలు పార్టీ వీడడంపై సామాజిక కార్యకర్త అన్నా హజారే ఇంతకు ముందు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ నిర్ణయాలు తీసుకునే హక్కు ప్రతి వ్యక్తికీ ఉంటుందన్నారు. అయితే నేతలు పార్టీని ఎందుకు వీడుతున్నారో పార్టీ నాయకత్వాలు తప్పక ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఆప్ సరైన మార్గంలో నడిచి ఉంటే ఆ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీలు పార్టీని వీడి ఉండేవారు కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆప్ ప్రస్తుత దుస్థితికి పార్టీ అధిష్ఠానానిదే పూర్తి బాధ్యత అని హజారే తేల్చిచెప్పారు.

## దీదీ రాజ్యంలో ప్రజాస్వామ్యం ఖూనీ

**న్యూఢిల్లీ:** పశ్చిమ బెంగాల్‌లో ఒక కాంగ్రెస్ కార్యకర్త హత్యకు గురికావడం దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. ఈ ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో ఉన్నది ప్రజాస్వామ్యం కాదని, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) గూండారాజ్ నడుస్తోందని ఆరోపించారు.

**దారుణ హత్య.. ఆవేదనలో రాహుల్**

అసన్సోల్‌లో కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న దేబ్‌దీప్ ఛటర్జీ అనే కార్యకర్తను పోలింగ్ అనంతరం కొందరు దుండగులు దారుణంగా కొట్టి చంపారు. ఈ ఉదంతంపై 'ఎక్స్' వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ.. ఇదొక అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. ఛటర్జీ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఆయన, అధికార టీఎంసీ పార్టీకి చెందిన గూండాలే పక్కా ప్రణాళికతో ఈ దారుణానికి ఒడిగట్టారని ఆరోపించారు.

**ప్రజాస్వామ్యం కాదు.. గుండారాజ్**

బెంగాల్‌లో ప్రజాస్వామ్యం కనుమరుగైందని, కేవలం టీఎంసీ గూండాల రాజ్యమే నడుస్తోందని రాహుల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఓటింగ్ ముగిశాక ప్రత్యర్థుల గొంతు నొక్కడం, దాడులు చేయడం, భయభ్రాంతులకు గురిచేయడమే టీఎంసీ నైజంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ హింసను ప్రోత్సహించలేదని, తాము రాజ్యాంగబద్ధమైన మార్గంలోనే నడుస్తామని అన్నారు. ఇదే తమ వారసత్వం, సంకల్పం అని ఆయన పేర్కొన్నారు.

**కఠిన శిక్ష పడాల్సిందే**

ఈ హత్యాకాండకు పాల్పడిన దోషులను తక్షణమే అరెస్టు చేసి, అత్యంత కఠినంగా శిక్షించాలని రాహుల్ డిమాండ్ చేశారు. బాధితుని కుటుంబానికి పూర్తి భద్రత కల్పించడంతో పాటు తగిన నష్టపరిహారం చెల్లించాలన్నారు. అసన్సోల్ నార్త్ అభ్యర్థి ప్రసేన్‌జిత్ పుటండికి అత్యంత సన్నిహితంగా పనిచేస్తున్న దేబ్‌దీప్‌పై టీఎంసీ అనుబంధ దుండగులే ఈ దారుణ దాడికి పాల్పడ్డారని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. భారతదేశ అహింసా సిద్ధాంతానికి మచ్చ తెస్తున్న ఇటువంటి నీచ రాజకీయాలకు తాము తలొగ్గేది లేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## టేకాఫ్ అవుతుండగా స్విస్ విమానంలో మంటలు

దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం త్రుటిలో విమాన ప్రమాదం తప్పింది. టేకాఫ్ అవుతుండగా విమానం ఇంజిన్‌లో సమస్య తలెత్తడంతో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో నలుగు ప్రయాణికులు గాయపడ్డారు. దిల్లీ విమానాశ్రయం పూర్తిస్థాయి అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, ఈ ఘటన ఆదివారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో జరిగింది. స్విస్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన స్విస్ ఎయిర్ ఫ్లైట్ ఎల్?ఎక్స్?147 దిల్లీ ఎయిర్?పోర్ట్? నుంచి స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌కు బయల్దేరడానికి సిద్ధమైంది. టేకాఫ్? అవుతున్న సమయంలో విమానంలో ఎడమ చక్రం వద్ద నుంచి మంటలు చెలరేగాయి. వెంటనే విమానాన్ని నిలిపివేసి ప్రయాణికులను కిందకు దించేశారు. అత్యవసర స్లైడ్?లను ఉపయోగించి కిందకు దించుకున్న సమయంలో నలుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. విమానంలో మొత్తం 232 మంది ప్రయాణికులు ఉన్నారు. తెల్లవారుజామున 2:06 గంటలకు రన్‌వే 28 వద్ద "ఫుల్ హైడ్రాలిక్ ఎమర్జెన్సీ"గా ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం అందింది. వెంటనే ఐదు ఫైర్ టెండర్లు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చాయి. చివరకు ఉదయం 3:30 ప్రాంతంలో విమానాన్ని సురక్షితంగా నిలిపినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులకు వసతి ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. త్వరలోనే మరో విమానంలో వారిని గమ్యస్థానాలకు చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విమానాన్ని తనిఖీ చేసి తదుపరి చర్యలు చేపట్టేందుకు స్విస్ సాంకేతిక నిపుణులు దిల్లీకి రానున్నారు. ఏప్రిల్ 16న దిల్లీ విమానాశ్రయంలో భారీ ప్రమాదం తప్పింది. స్పైస్‌జెట్ విమానం టాక్సింగ్ చేస్తుండగా నిలిచి ఉన్న ఆకాశ ఎయిర్ విమానాన్ని ఢీకొట్టింది. స్పైస్‌జెట్ విమానం గేటు వద్దకు కదులుతున్న సమయంలో హైదరాబాద్‌కు టేకాఫ్ అయ్యేందుకు సిద్ధంగా ఉన్న ఆకాశ ఎయిర్ విమానాన్ని ఢీకొన్నాయి.

# డీజిల్, పెట్రోల్ కొరత లేదు

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఏమాత్రం లేదని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, పౌర సరఫరాల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని ఇంధన నిల్వలు, సరఫరా తీరుపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. సరఫరా గొలుసులో చోటుచేసుకున్న చిన్నపాటి సాంకేతిక లోపాల వల్ల కొన్ని బంకులు మూతపడటాన్ని సోషల్ మీడియాలో భూతద్దంలో చూపిస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. రాష్ట్రంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, జేసీలు నిరంతరం మీడియా ద్వారా వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. అనవసర భయాందోళనల వల్ల వినియోగదారులు తమ అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారని, దీనివల్ల సరఫరా వ్యవస్థపై అదనపు భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు. కొన్నిచోట్ల వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి, లీటరుకు ఐదు రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.



**అధికారులకు దిశానిర్దేశం**

అంతేకాకుండా చట్ట విరుద్ధంగా బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై పోలీసు, రెవెన్యూ, తూనికల కొలతల శాఖలు సమన్వయంతో దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి మొబైల్ స్క్వాడ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. సాధారణ వినియోగదారులకు డబ్బాలు, డ్రమ్ముల్లో పెట్రోల్ పోయవద్దని నిబంధన ఉన్నప్పటికీ, రబీ కోతలు, ఆక్వా సాగు దృష్ట్యా రైతులు ఇబ్బంది పడకూడదని మంత్రి సూచించారు. రైతులకు బల్క్‌గా ఇంధనం ఇచ్చేందుకు అధికారుల సంతకం తో కూడిన ప్రత్యేక ఓచర్లను జారీ చేస్తామని వెల్లడించారు. నిన్నటి కంటే ఇవాళ పరిస్థితి మెరుగుపడిందని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కారణాలతో 411 బంకులు మాత్రమే తాత్కాలికంగా మూతపడ్డాయని వివరించారు. వీటిని తక్షణమే పునరుద్ధరించేలా ఆయిల్ కంపెనీలు చర్యలు తీసుకోవాలి అని మంత్రి మనోహర్ తెలిపారు.

**అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**

అదే విధంగా ఆయిల్ డిపోల నుంచి అవుట్‌లెట్స్‌కు నిరంతరం సరఫరా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని మంత్రి నాదెండ్ల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రైవేటు ఆయిల్ కంపెనీల డిపోలను కూడా తనిఖీ చేయాలని, డీలర్ అసోసియేషన్ ప్రతినిధులు లేవనెత్తే క్షేత్రస్థాయి సమస్యలను వెంటనే పరిష్కరించి, ఎక్కడా గొడవలు జరగకుండా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాహనదారులు సంయమనం పాటించాలని, ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని మంత్రి నాదెండ్ల మనోహర్ పునరుద్ఘాటించారు.

మార్కాపురం జిల్లాలో పెట్రోలు, డీజిల్ కొరత వేధిస్తోంది. చాలా ప్రాంతాల్లో ఇప్పటికే నో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేశారు. పెట్రోల్, డీజిల్ ఉన్న బంకుల వద్ద వాహనాల రద్దీ కొనసాగుతోంది. మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి ప్రాంతాల్లో దాదాపుగా బంకులు మూతపడ్డాయి. మార్కాపురంలోని అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకులో ఉదయం నుంచి ద్విచక్ర వాహనాలు బారులు తీరాయి. ఇంధన కొరత, వాహనదారులు, రైతుల ఇబ్బందులపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, ఆయిల్ కంపెనీలతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సీఎస్, పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు.

# ప్రపంచం చూపు విశాఖ వైపు

-మొదటిపేజీ తరువాయి

ఐటీ దిగ్గజం గూగుల్ రూ.లక్షా 35 వేల కోట్లతో విశాఖలో ఏర్పాటు చేస్తున్న మెగా డేటా సెంటర్, ఏఐ హబ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 28న భూమి పూజ చేయనున్నారు. విశాఖలో గూగుల్ ఏర్పాటు చేసేది కేవలం డేటా సెంటర్ కాదు! అదో ఏఐ మెగా హబ్! ఇక్కడ డేటా సెంటర్‌తో పాటు వివిధ సంస్థలకు ఏఐ ఆధారిత కంప్యూటింగ్ సేవలు అందించే మౌలిక వసతులు, భారీ ఎత్తున డేటా స్టోరేజీ, అత్యంత వేగవంతమైన కమ్యూనికేషన్ సదుపాయాలు వంటివి ఏర్పాటవుతాయి. ఇది ఓ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు. సముద్ర గర్భంలో వేసే కేబుళ్లతో అభివద్ధి చేసే ఇంటర్నేషనల్ సబ్‌సీ గేట్‌వేతో వివిధ దేశాలతో అనుసంధానం ఏర్పడుతుంది. గూగుల్ క్లౌడ్ ఏఐకి సంబంధించి మొత్తం ఆసియాకే విశాఖ గేట్‌వేగా మారనుంది.



**ఒక గిగావాట్‌కుపైగా సామర్థ్యంతో**

విశాఖ, అనకాపల్లి జిల్లాల పరిధిలో గూగుల్ సంస్థ ఒక గిగావాట్‌కుపైగా సామర్థ్యంతో మూడు చోట్ల డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తోంది. వీటి కోసం రాష్ట్ర ప్రభుత్వం తర్లువాడతో 266.6 ఎకరాలు, అడవివరంలో 160 ఎకరాలు, అనకాపల్లి జిల్లా రాంబిల్లి వద్ద 174.80 ఎకరాలు కేటాయించింది. 2028 నాటికి ఈ మూడు డేటా సెంటర్లను పూర్తిచేయాలన్నది గూగుల్ లక్ష్యం. తొలిదశలో తర్లువాడలో ఏర్పాటు చేస్తున్న డేటా సెంటర్‌కు ఈ నెల 28న శంకుస్థాపన చేస్తున్నారు. వైజాగ్ మెగా డేటా పార్క్ లిమిటెడ్ పేరుతో ఏర్పాటు చేస్తున్న ఈ ప్రాజెక్టుకు అదానీ సంస్థ మౌలిక వసతుల భాగస్వామిగా ఉంది. గూగుల్ మెగా డేటా సెంటర్ ప్రకటనతో యావత్ ప్రపంచం దృష్టిని విశాఖ ఆకర్షించింది. డేటా సెంటర్‌తో విశాఖ రూపురేఖలు మారిపోతాయని స్వయంగా గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ 2025 అక్టోబర్‌లో అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో జరిగిన ఓ కార్యక్రమంలో పేర్కొన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఐటీ, టెక్నాలజీ రంగంలో విశాఖకు పెట్టుబడులు తరలిరావడానికి, ఆ ఎకోసిస్టమ్ ఏర్పడేందుకు, పెట్టుబడిదారుల్లో నమ్మకం పెంచేందుకు పటిష్ఠమైన దారులు పరచనుంది.

**విశాఖకు రిలయన్స్, బ్రూక్‌ఫీల్డ్ సంస్థలు**

గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ప్రకటన తర్వాత రిలయన్స్, బ్రూక్‌ఫీల్డ్ సంస్థలు కూడా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. మరిన్ని ఐటీ ,ఏఐ, క్లౌడ్, సెమీకండక్టర్ కంపెనీలు విశాఖకు తరలివచ్చేందుకు గూగుల్ డేటా సెంటర్ దోహదం చేస్తుందన్నది నిపుణుల అభిప్రాయం. ఏఐ మోడల్ డెవలప్‌మెంట్‌కు కావాల్సిన కంప్యూటింగ్ అవసరాల కోసం అనేక స్టార్టప్‌లు, ఏఐ ల్యాబ్‌లు, రీసెర్చ్ సెంటర్లు, ఇంక్యుబేటర్లు, టెస్టింగ్ సెంటర్లు, = డఐ ల్యాబ్‌లు కూడా విశాఖలో ఏర్పాటవుతాయని వారు చెబుతున్న మాట.

కేవలం డేటా సెంటర్‌తో వేలల్లో ఉద్యోగాలు రావు. కానీ విశాఖలో గూగుల్ ఏఐ సేవలు అందించే మెగా హబ్‌ను ఏర్పాటు చేస్తోంది. దీనికి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, డేటా సెంటిస్ట్‌లు, ఏఐ, మెషీన్ లెర్నింగ్ నిపుణులతో పాటు, విద్యుత్ సరఫరా, కూలింగ్, నెట్‌వర్కింగ్ వ్యవస్థల నిర్వహణకు అవసరమైన హార్డ్‌వేర్ నిపుణులూ పెద్ద సంఖ్యలో అవసరమవుతారు. డేటా సెంటర్‌కు సమీపంలో ఉంటే కలిగే ప్రయోజనాలను అందిపుచ్చుకునేందుకు ఏఐ ఆధారిత కంపెనీలన్నీ విశాఖకు తరలివస్తాయి. దానికి అవసరమైన ఏకోసిస్టమ్ ఏర్పాటవుతుంది.

**లక్షా 88 వేల ఉద్యోగావకాశాలు**

గూగుల్‌తో పాటు దాని ఆధారంగా ఏర్పాటయ్యే కంపెనీల్లో కలిపి లక్షా 88 వేల దాకా ఉద్యోగావకాశాలు వస్తాయని అంచనా. అటు డేటా సెంటర్ల నిర్మాణ సమయంలో మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ వంటి రంగాలకు చెందిన నిపుణులు, నిర్మాణరంగ కార్మికులకు అందరికీ కలిపి సుమారు 60 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్లు, స్విచ్‌గేర్లు, కూలింగ్ సిస్టమ్‌లు, బిల్డింగ్ మెటీరియల్, యూపీఎస్‌లు, జనరేటర్లు వంటి బ్యాకప్ పవర్ సరఫరాదారులు, వర్కర్లకూ ఉపాధి లభిస్తుంది. వీటికి అవసరమైన పరికరాలు సరఫరా చేసే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటవుతాయి. స్థిరాస్తి, నిర్మాణ, రవాణా, ఆతిథ్య రంగాలకూ ఊతం దక్కుతుంది. దేశ, విదేశాలకు చెందిన ఐటీ, సాఫ్ట్‌వేర్ నిపుణుల రాకపోకలతో ఎయిర్ కనెక్టివిటీ పెరుగుతుంది.

**పెద్ద సంఖ్యలో విద్యాసంస్థలు**

ఏఐ, ఎంఐలపై పనిచేసే కంపెనీలకు కావాల్సిన నిపుణుల్ని తయారుచేసేందుకు విశాఖ చుట్టుపక్కలకు విద్యాసంస్థలూ పెద్ద సంఖ్యలో వస్తాయి. ఇప్పటికే ఉన్న విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలూ ఏఐ, ఎంఐ, డేటా ఇంజినీరింగ్‌ల్లో ప్రత్యేక కోర్సులు ప్రారంభిస్తాయి. విశాఖలో డేటా పార్క్ శంకుస్థాపనకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌తో పాటు ఆ సంస్థ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ నెల 27న ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలకు హాజరవుతున్న సీఎం చంద్రబాబు అదే రోజు సాయంత్రం గూగుల్ ప్రతినిధుల గౌరవార్థం విందు ఇస్తున్నారు. 28న జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 2019కి ముందే అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో విశాఖలో రూ.70 వేల కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటుకు అదానీ సంస్థ సిద్ధమైంది. 2019లో కాపులుప్పాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా ఆ ప్రాజెక్టుకు శంకుస్థాపన కూడా జరిగింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం అదానీ గ్రూప్‌ని ముప్పుతిప్పలు పెట్టింది. ప్రాజెక్టును 30 వేల కోట్లకు కుదించేలా చేసింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ ఉదాసీనత వల్ల ఆ ప్రాజెక్టు కూడా ఆచరణ రూపం దాల్చలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేశ్, అధికారులు చేసిన కృషి వల్ల వైఎస్సార్సీపీ హయాంలో దెబ్బతిన్న రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ని కొద్ది కాలంలోనే పునరుద్ధరించింది. దీంతో ఏకంగా గూగుల్ విశాఖకు తరలివస్తోంది.

# డీలిమిటేషన్ అధికార కూటమికి బ్రహ్మాస్త్రం

డీలిమిటేషన్ దెబ్బ నుంచి తృటిలో వైసీపీ తప్పించుకుంది. పార్లమెంట్ లో ఈ నెల 17న ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఓటమి పాలు కావడం వైసీపీకి లోలోపల ఆనందాన్ని ఇచ్చింది అని అంటున్నారు. ఎందుకంటే ఈ బిల్లు కనుక సవ్యంగా పాస్ అయి ఉంటే ఏపీలో తొలి దెబ్బ వైసీపీకే పడేది అని అంటున్నారు. అధికారంలో కూటమి ప్రభుత్వం ఉంది. చంద్రబాబు సీఎం గా ఉన్నారు. ఆయన అపర చాణక్యంతో డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది అంటే వైసీపీ బలమంతా దూది పింజె మాదిరిగా ఎగిరిపోయేదని విశ్లేషణ లు ఉన్నాయి. వైసీపీ బలం ఉన్న చోట్ వీక్ చేస్తూ ఆ పార్టీ పుట్టె ముంచగలిగే విధంగా ఈ డీలిమిటేషన్ అధికార కూటమికి ఒక బ్రహ్మాస్త్రంగా పనిచేసేది అని అంటున్నారు. ముఖ్యంగా రాయలసీమ వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్. ఇక్కడ ఫ్యాన్ పార్టీ కకావికలు అయ్యే విధంగా కూటమి భారీ స్కెచ్ రూపొందించింది అన్న వార్తలు కూడా ఆ మధ్య వినిపించాయి. ఆఖరికి వైసీపీ అధినేత జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల సైతం రెండు ముక్కలు అయ్యేదని వైసీపీ కుటుంబానికి యాభై ఏళ్ళుగా కంచుకోటగా ఉన్న ప్రాంతం పూర్తిగా కొత్త రూపు సంతరించుకుంటే జగన్ కి పోటీ చేసేందుకు సైతం వేరే నియోజకవర్గం ఎంపిక చేసుకునే పరిస్థితి ఉండేదని కూడా చర్చ సాగింది. అంతే కాదు వైసీపీకి చెందిన దిగ్గజ నేతల స్థావరాలు సైతం డీలిమిటేషన్ ప్రక్రియలో కొట్టుకుని పోయేవని కూడా ప్రచా రం సాగింది. అయితే డీలిటేషన్ ప్రక్రియ అన్నదే లేకుండా చివరిలో ఇండియా కూటమి యాంటీ చేసి గండి కొట్టింది. మహిళా బిల్లుని ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని డీలిమిటేషన్ కాకుండా చేశారు అని జగన్ భారీ ట్వీట్ చేసి మరీ జాతీయ స్థాయిలో విపక్షాలను విమర్శించినా లోగుట్టు అయితే వైసీపీకి ఈ పరిణామం మహదానందం కలిగించింది అని అంటున్నారు. విపక్షం అంతా ఒక్కటిగా నిలిచి బిల్లుని ఓడించకపోతే ఈపాటికి దేశంలో విపక్షాల భయాలు సందేహాలు ఎలా ఉన్నా ఏపీలో మాత్రం వైసీపీకి అసలుకే ఎసరు వచ్చేసి ఉండేదని అంటున్నారు. దీంతో వైసీపీ నేతలు అంతా ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు అని అంటున్నారు. అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి ఇంకా చేతిలో మూడేళ్ళ పాటు అధికారం ఉంది. దాంతో పాటుగా పట్టుదలకు మారు పేరు అయిన ఆయన మరో రూపంలో కనుక ఈ డీలిమిటేషన్ బిల్లు తీసుకుని వస్తే ఎలా అన్నదే చర్చగా ఉంది. అంతే కాకుండా ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వంలో బీజేపీ ఉంది. కేంద్రంలో టీడీపీ మంత్రులు ఉన్నారు. కాబట్టి డీలిమిటేషన్ ప్రక్రియ జాతీయ స్థాయిలో నిలిచిపోయినా ఏపీ తెలంగాణా రాష్ట్రాల మేరకు అసెంబ్లీ సీట్ల పెంపుదలకు గట్టిగా పట్టుబట్టి ఒప్పించినట్లు అయితే ఆ రూపంలో అయినా సీట్లు పెరుగుతాయని అంటున్నారు. అదే జరిగితే పులి మీద పుట్ర అన్నట్లు మరో కొత్త ముప్పు వైసీపీకి పొంచి ఉన్నట్లే అని అంటున్నారు. ఏది ఏమైనా ప్రస్తుతానికి మాత్రం వైసీపీకి భారీ రిలాక్స్ అయితే వచ్చిందని అంటు న్నారు. మరి ఇంతా చేసి ఎందుకు డీలిమిటేషన్ బిల్లుకు వైసీపీ మద్దతు ఇచ్చింది అంటే అక్కడే ఉంది రాజకీయ మతలబు అని అంటున్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కి చెడ్డ కాకుండా అక్కడ ఓటేసినా మనసంతా డీలిమిటేషన్ బెంగతోనే నిండిపోయిందని అంటున్నారు. అలా వైసీపీ బెంగ పడిన వేళ కాగల కార్యాన్ని ఇండియా కూటమి తీర్చేసింది అని అంటు న్నారు. మొత్తం మీద అయితే రాహుల్ గాంధీకి వైసీపీ థాంక్స్ చెప్పుకోవాలని సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ పడుతున్నారు

## రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత

-మొదటిపేజీ తరువాయి

కొనుగోళ్లు భారీగా పెరిగాయని అధికారులు తెలిపారు. శనివారం రోజు 10,345 కిలో లీటర్ల పెట్రోల్, 14,156 కిలో లీటర్ల డీజిల్ అమ్మకం జరిగినట్లు అధికారులు వివరించారు. సాధారణ అమ్మకం కంటే ఒక్కసారిగా 50 శాతం అమ్మకాలు పెరగడంతో బంకుల్లో నిల్వలు అయిపోతున్నాయని అధికారులు వివరించారు. ఆందోళన కొనుగోళ్ల కారణంగా సరఫరా పెరిగినా వినియోగదారులు అనేక చోట్ల బారులు తీరి కొనుగోళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.

ఆక్వా రంగంలో డ్రమ్‌లలో కొనుగోళ్లు జరుపుతారని వారికి పెట్రో ఉత్పత్తులు విక్రయించే విషయంలో సమస్య తలెత్తుతోందన్నారు. పరిష్కారం చూపేందుకు కలెక్టర్లు, ఫిషరీష్ శాఖ అధికారులు వెంటనే కార్యాచరణ అమలు చేయాలని ఈ సందర్భంగా సీఎం అధికారులను అదేశించారు. ప్రభుత్వ శాఖలు తీసుకున్న చర్యలు, సమస్య పరిష్కారంపై సాయంత్రంలోగా తనకు నివేదిక ఇవ్వాలని సీఎం అధికారులను అదేశించారు.

**రాష్ట్రంలో డీజిల్, పెట్రోల్ కొరత లేదు**

రాష్ట్రంలో డీజిల్, పెట్రోల్ పరిస్థితిపై మంత్రి నాదెండ్ల మనోహర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు." రాష్ట్రంలో డీజిల్, పెట్రోల్ కొరత లేదు. సరఫరాలో వచ్చిన చిన్నపాటి లోపాలు వల్లే బంకులు మూతపడుతున్నాయి. ఇంధనానికి ఎలాంటి లోటు లేదు, ఆందోళన అవసరం లేదు. సమాచార, ప్రసార మాధ్యమాల్లో ఎప్పటికప్పుడు వివరాలు తెలపాలి. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించుకోవాలి. పలు చోట్ల కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. చట్ట విరుద్ధంగా బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠినంగా చర్యలు. వాహనదారుల్లో భయాందోళనలతో సరఫరా చైన్ దెబ్బ తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆయిల్ డిపోల్లో జిల్లా అధికారులు నిత్య పరిశీలన చేయాలి. ప్రైవేటు ఆయిల్ కంపెనీల డిపోలు, అవుట్‌లెట్‌లనూ తనిఖీలు చేయాలి. భయాందోళనతో గొడవలు జరగకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలి." అని మంత్రి నాదెండ్ల తలిపారు.

**బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు**

మరోవైపు రాష్ట్రంలోని పలుచోట్ల పెట్రోల్, డీజిల్ కొరత అధికమైంది. శుక్రవారం రాత్రి మొదలైన ఈ సమస్య శనివారం, నేడు(ఆదివారం) మరింత తీవ్రమైంది. చాలా మంది అవసరానికి మించి ఎక్కువ కొనుగోలు చేయడంతో నిల్వల తగ్గిపోతున్నాయి. పలుచోట్ల పెద్ద ప్లాస్టిక్ డబ్బాలు, డ్రమ్ముల్లో డీజిల్ కొని తీసుకెళ్తున్నారు. దీంతో బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు. స్టాక్ ఉన్నచోట జనం బారులు తీరుతున్నారు. వరి కోత యంత్రాలు, ఆక్వా సాగులో ఏరియేటర్లకు డీజిల్ కావాలంటూ రైతులు బంకుల వద్ద క్యూ కడుతున్నారు.

## టోల్ గేట్ సిబ్బందిపై ఎమ్మెల్యే అనుచరుల దాడి

టోల్‌గేట్ సిబ్బందిపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అనుచరుల దాడిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టోల్‌గేట్ సిబ్బందిపై దాడికి దిగిన సురేంద్రబాబు అనుచరులపై కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె – తిరుపతి రహదారిపై గండబోయినపల్లె వద్ద టోల్‌గేట్ సిబ్బందితో నిన్న(శనివారం) ఎమ్మెల్యే సురేంద్రబాబు అనుచరుల వాగ్వాదం, దాడికి పాల్పడ్డారు. దీనిపై స్పందించిన చంద్రబాబు చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం గండబోయినపల్లె టోల్ గేట్ సిబ్బందిపై అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అనుచరుల దాడి చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. హైవే టోల్ సిబ్బందిపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అనుచరులు దాడికి పాల్పడ్డారు. గండబోయినపల్లె టోల్ ప్లాజా వద్ద ఓ మహిళ, మేనేజర్ రవి, సిబ్బందిపై దాడి చేశారు. ఎమ్మెల్యే బండిని ఆపుతారా అంటూ ఉద్యోగి శ్రీలత, మేనేజర్ రవిపై దాడి చేసిన దృశ్యాలు సీసీ కెమెరాల ద్వారా బయటపడ్డాయి. మేనేజర్ రవిని కొట్టడంతో పాటు లాక్కెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలలో రికార్డయ్యాయి.

## 'తప్పుడు సాక్ష్యం చెప్పకపోతే చంపి శవాలు మాయం చేస్తా'

-మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. దళిత యువకుడు, డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక సాక్షులను ఎమ్మెల్సీ అనంతబాబు వీడియోకాల్ చేసి మరీ బెదిరించారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు తెలిపారు. కోర్టులో తప్పుడు సాక్ష్యం చెప్పకుంటే చంపి శవాలను మాయం చేస్తానని భయపెట్టినట్లు వెల్లడించారు. సాక్షులకు రూ.లక్ష చొప్పున ఇచ్చి ప్రలోభాలకు గురిచేయడంతో పాటు వారి నుంచి ఖాళీ పత్రాలపై సంతకాలు తీసుకున్నారని వివరించారు. కోర్టులో తమకు అనుకూలంగా మాట్లాడకపోతే ఈ పత్రాలను అడ్డుపెట్టుకుని వారిని వేధించేందుకు కుట్ర పన్నారని పేర్కొన్నారు. అనంతబాబు అనుచరులు కడియాల చిన్నబాబు, కడియాల సతీశ్, మాగంటి రాంబాబు సాక్షులను ఓ అపార్ట్‌మెంట్‌కు తీసుకెళ్లి బేరసారాలు నడిపారని తెలిపారు. దీని వెనుక ప్రధాన కుట్రదారు ఎమ్మెల్సీ అనంతబాబేనని పోలీసులు తేల్చారు.

**హత్య కేసులో సాక్షులకు లంచమిచ్చి**

నిందితుడు అనంతబాబు సర్పవరం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన హత్య కేసులో విచారణకు అంతరాయం కలిగించి, కీలక సాక్షులను భయపెట్టడం ద్వారా నేరానికి పాల్పడ్డారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో ప్రస్తావించారు. తద్వారా హత్య కేసులో కోర్టు విధించిన షరతులను ఉల్లంఘించారని తెలిపారు. ఇప్పటి వరకు జరిపిన దర్యాప్తులో అనంతబాబు ప్రధాన సూత్రధారి అని వెల్లడైందన్నారు. హత్య కేసులో సాక్షులకు లంచమిచ్చి, తప్పుడు సాక్ష్యం చెప్పించడం ద్వారా శిక్ష నుంచి తప్పించుకోవాలనే పన్నాగం ప్రాథమికంగా రుజువైందని పేర్కొన్నారు. సహ నిందితుల వాంగ్మూలాలు ఏ1 పాత్రను బలపరుస్తున్నాయని స్పష్టం చేశారు.

**నిందితునికి గతంలో నేర చరిత్ర**

అరెస్టు నుంచి తప్పించుకుని 4 రోజులపాటు పరారవ్వడం కూడా ఆయనలోని నేరభావనను ప్రతిబింబిస్తోందని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. అనంతబాబును అరెస్టు చేయకుంటే పారిపోవడానికి అనేక అవకాశాలున్నాయని, సాక్ష్యాలను తారుమారు చేయగలరని తెలిపారు. ఫిర్యాదుదారు కుటుంబసభ్యుల భద్రతకు నిరంతరం ముప్పు కలిగిస్తున్నారని పేర్కొన్నారు. నిందితునికి గతంలో నేర చరిత్ర ఉందని రిమాండ్ రిపోర్టులో ప్రస్తావించారు.

**న్యాయం జరిగే అవకాశం ఉండదు**

ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని మరికొంతమంది ముఖ్య సాక్షులను విచారించాల్సి ఉందన్నారు. పరారీలో ఉన్న కడియాల చిన్నబాబు, కడియాల సతీశ్‌ను అరెస్టు చేయాలని తెలిపారు. ఈ కేసుకు అనుబంధంగా ఉన్న హత్య కేసులో 48 మంది ప్రాసిక్యూషన్ సాక్షులున్నారని వెల్లడించారు. వారి విషయంలో ఏ మాత్రం జోక్యం చేసుకున్నా బాధిత కుటుంబానికి న్యాయం జరిగే అవకాశం ఉండదని తెలిపారు.

## వలంటీర్ల వ్యవస్థ ముగింపేనా...

**విశాఖపట్టణం :** వాలంటీర్ వ్యవస్థ.. వైసీపీ హయాంలో పెన్షన్ల పంపిణీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేందుకు వైసీపీ ఏర్పాటు చేసిన ఔట్ సోర్సింగ్ వ్యవస్థ. ఈ వాలంటీర్ సిస్టమ్‌ను వైసీపీ దుర్వినియోగం చేసిందన్నదానిపైనే ఏపీ ఎన్నికల వేళ పెద్దఎత్తున చర్చ జరిగింది. వాలంటీర్ల సెంట్రిక్‌గానే ఎలక్షన్ ప్రచారం నడిచింది. ఈ నేపథ్యంలో కూటమి వాలంటీర్లపై అప్పట్లోనే సీరియస్ కామెంట్స్ చేసింది. ఇక పవర్‌లోకి వచ్చాక వాలంటీర్ల ముచ్చటే తీయకుండా సున్నితంగా ఆ సిస్టమ్‌కు చెక్ పెట్టగలిగింది.వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని అప్పట్లో సర్పంచ్‌లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరగా క్లియర్ కట్ క్లారిటీ ఇచ్చేశారాయన. అసలు వాళ్లు ఉద్యోగంలో ఉంటే రద్దు చేయవచ్చని, కానీ అసలు వ్యవస్థలోనే లేరని చెప్పేశారు. దీంతో కూటమి సర్కార్ వాలంటీర్ వ్యవస్థకు మంగళం పాడినట్లేనని విమర్శించింది వైసీపీ. తాము లక్షల మంది వాలంటీర్లను పెట్టి ప్రజలకు ప్రభుత్వ సేవలను దగ్గర చేస్తే కూటమి సర్కార్ ప్రజలను ఇబ్బంది పెడుతోందని అటాక్ చేసింది. అయితే ఇప్పుడు వైసీపీ కూడా వాలంటీర్ వ్యవస్థపై యూటర్న్ తీసుకుంది. అప్పుడు జరిగిన డ్యామేజ్‌ను కవర్ చేసుకునేందుకు క్యాడర్ మనసు గెలుచుకునేందుకు సరికొత్త స్టేట్‌మెంట్స్‌తో ఇండికేషన్స్ పంపిస్తోంది.గత ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమికి వాలంటీర్ వ్యవస్థే కారణమని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఈ మధ్య కామెంట్స్ చేశారు.

# రామన్నపాలెం గ్రామ పెద్ద పటేల్ దుమ్మిరి బ్రహ్మయ్య హఠాన్మరణం

**సంతాపం తెలిపిన కోయత్తోర్ బాట కార్యవర్గం, పూర్వ విద్యార్థులు**

**చింతూరు ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి** రామన్నపాలెం గ్రామానికి చెందిన గ్రామ పెద్ద పటేల్ కీ .శే దుమ్మిరి బ్రహ్మయ్య ఆదివారం తెల్లవారు జామున భద్రాచలం ఆసుపత్రి లో మృతి చెందారు. వారి మృతి పట్ల రామన్నపాలెంలోని కోయ తోర్ బాట వ్యవస్థాపకులు, విద్యార్థులు, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి సానుభూతి ఒక ప్రకటనలో వ్యక్తం చేశారు. బ్రహ్మయ్య రామన్నపాలెం గ్రామ పెద్ద పటేల్ అందరికంటే గొప్ప అనే ఆలోచనే అతనికి ఉండేదని, . ఎవరికీ అన్యాయం జరగకుండా చూడడం అనేది అతని ప్రత్యేకత . కీ.శే . శ్రీ బ్రహ్మయ్య గారి అమ్మ స్వర్గీయ దుమ్మిరి పిచ్చమ్మ మాట వల్ల రామన్న పాలెం లోకోయతోర్ బాట కు అంకురార్పణ జరిగిందని . గిరిజన పిల్లలకు చదువు చెప్పడానికి ఎక్కడినుండో వచ్చిన వారు ఎంతో కష్ట పడుతుంటే మనం ఉపయోగపడాలని . మన గ్రామం బాగు పడుతుందని . చుట్టుపక్కల గ్రామాలు బాగుపడతాయని, బ్రహ్మయ్య అన్న మాటలను పదే- పదే గుర్తు చేశారు.కోయ తోర్ బాటకూ ..బాట విద్యార్థులకూ అనేక రకాలు గా తమ తోడ్పాటు ను అందించే వారని . తనకు వీలు కుదిరినప్పుడల్లా వచ్చి పిల్లలతో మాట్లాడే వాళ్ళు. గ్రామ పెద్ద పటేల్ గా అందించిన నైతిక మద్దతు, ప్రోత్సాహం చాలా గొప్పదని,సహనశీలి, మానవత్వం, పెద్దరికం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి. చిరునవ్వుల పలకరింపులు అందరి హృదయాలలో సుస్థిరస్థానం ఏర్పరిచిందని . ఒక ఆదర్శ వంతమైన గ్రామ పెద్దగా ఉండి మానవత విలువలకు, మాటకు కట్టుబడి, న్యాయం వైపు నిలబడే గొప్ప వ్యక్తియని జ్ఞాపకం చేసుకుంటున్నారు. అకస్మాత్తుగా చని పోవటం ఈ ప్రాంతానికే తీరని లోటని, ఆ లోటు తీర్చ లేనిదని . ప్రగాఢ సంతాపాన్ని, విచారాన్ని కోయతూరు బాట విద్యార్థులూ, కార్యవర్గ సభ్యులు జల్లి మల్లయ్య , దుమ్మిరి భీమమ్మ, సంస్థాపక సభ్యులు జి.యాదయ్య , కే. పాండు తదితరులు తీవ్ర విచారము, సంతాపాన్ని తమ పత్రిక ప్రకటన




ద్వారా తెలియజేశారు. చివరిగా వారి అత్మ కు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ , వారి కుటుంబ సభ్యులకు , సమీప బంధువులకూ , మిత్రులకూ , గ్రామ ప్రజలకూ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం...

# అయ్యవారిగూడెంలో వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ







**మన సంస్కృతి, సంప్రదాయాలే గిరిజన జీవనానికి ప్రాణాధారం**

**కూనవరం, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా చింతూరు డివిజన్‌లోని కూనవరం మండలం కరకగూడెం పంచాయతీ పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వనవాసి ధర్మరక్షా సమితి రాజమండ్రి శాఖ ఈ విగ్రహాన్ని విరాళంగా అందజేసింది.గిరిజన గ్రామాల్లో ఆధ్యాత్మిక చైతన్యం నింపే లక్ష్యంతో 2020లో వనవాసి ధర్మరక్షా సమితి రాజమండ్రి శాఖ 108 అభయాంజనేయ స్వామి విగ్రహాలను పంపిణీ చేయాలని సంకల్పించింది. ఈ క్రమంలో జిల్లాలోని 12 మండలాల్లో ఇప్పటివరకు 93 విగ్రహాలను ప్రతిష్ఠించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ మండల, డివిజన్ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం నిర్వహించిన సమావేశంలో సమితి ప్రతినిధులు రాధాకృష్ణ, పద్మావతి మాట్లాడారు. "భారతదేశంలో పుట్టిన సనాతన ధర్మం లక్షలాది సంవత్సరాల చరిత్ర కలిగినది. కాలం మారుతున్నా నేటికీ ఇది నూతనంగా విరాజిల్లుతోంది."ధర్మాన్ని కాపాడటంలో అడవి బిడ్డలు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారు. సమాజం గిరిజనుల నుంచే సంస్కృతి, సంప్రదాయాలను నేర్చుకుంది." భాష-- సంస్కృతి: "ధర్మం పటిష్టంగా ఉండటానికి ఆదివాసులే కారణం. తమ భాష, సంప్రదాయాలను ఎప్పటికీ మరువకూడదు."అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# పాలగూడెం గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**టీడీపీ నాయకుల హామీ**

**కూనవరం, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** పాలగూడెం గ్రామం ప్రజలు తమ గ్రామంలో నెలకొన్న పలు మౌలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం టీడీపీ మండల నాయకులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ గ్రామం కరకగూడెం పంచాయతీ పరిధిలో ఉంది. ఈ సందర్భంగా టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి అప్పారావు పోడియం, మాజీ మండల అధ్యక్షులు గడేసుల ప్రేమ్ చంద్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కనక సర్వేశ్వరరావు పాల్గొన్నారు. గ్రామస్తులు ప్రస్తావించిన ప్రధాన సమస్యలు గ్రామంలోని బీటీ రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నదని, రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టాలని కోరారు. గ్రామంలోని రెండు చెరువులకు గండ్లు పడటంతో సాగునీటికి ఇబ్బందులు కలుగుతున్నాయని, వెంటనే మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో 90% పూరీ ఇళ్లే ఉన్నందున ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల మంజూరు చేయాలని కోరారు. వేసవిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, శాశ్వత పరిష్కారం చూపాలని విన్నవించారు. ఈ సమస్యలను విన్న అప్పారావు పోడియం మాట్లాడుతూ, ప్రజల ఇబ్బందులను పూర్తిగా అర్థం చేసుకున్నామని, అన్ని సమస్యలను ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం సాధించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే కట్టుబడి ఉన్నారని, త్వరలోనే సమస్యలు పరిష్కారం దిశగా ముందుకు సాగుతాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో



గ్రామస్తులు సరియం పొద్దయ్య, సరియం మహేష్, తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు డా"సాయిగణేష్.

తేది. 27/04/2026.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్. పాతపట్నం మండలం దశరధపురం గ్రామానికి చెందిన డొక్కర ధనుంజయ అనసూయ దంపతుల కుమారుడు ప్రేమ్ కుమార్ యామిని వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. పాతపట్నం మండలం తీమర గ్రామానికి చెందిన లండ తాతబాబు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఆయనతోపాటు గ్రామస్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు





**హోళగుంద, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి న్యూస్:-** హోళగుంద మండల కేంద్రంలో ఆదివారం వాసవి మాత జయంతి ఉత్సవాలను ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పెద్ద బావి నుంచి స్థానిక వాసవి మాత ఆలయ స్థలం వరకు వాసవీ కన్యకా పరమేశ్వరి చిత్రపటాన్ని ప్రత్యేక అలంకరణ వాహనంలో ఉంచి గ్రామపుర వీధులకుండా భజనలతో, మహిళల కలశ ఊరేగింపు శోభాయాత్ర నిర్వహించారు.వాసవిదేవి జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేక పూజలలో భాగంగా లలితాసహస్రనామావళి పఠించి, కన్యకాపరమేశ్వరి జీవిత చరిత్ర పారాయణం చేశారు.వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో అన్నదాన ప్రసాదాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానిక ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి కృష్ణమూర్తి, శివప్ప, గోపాల్, సత్యం, పద్మనాభశెట్టి, జిటి ప్రకాష్ శెట్టి, ప్రసాద్ శెట్టి,సింగం సుదర్శన్ శెట్టి,నవీన్ కుమార్ శెట్టి,రాజేష్,పలు గ్రామాల నుండి వచ్చిన ఆర్యవైశ్య నాయకులు కార్యకర్తలు,తదితరులు చిన్నారులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూండాలేశ్వరం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కూండాలేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో తనేల్ పేట లో డా బీ ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు డా బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించరు మహిళలు ప్రత్యేక నీలిరంగు చీరలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా కనిపించరు యూత్ మరియు చిన్నారులు అంబేద్కర్ వారికీ జేజేలు పలుకుతూ ఆనందంతో డాన్సులు చేస్తూ ఈ డా బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

## జి.కొండూరులో ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు



**జి.కొండూరు :( ఏప్రిల్ 26,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి. కొండూరులో పంజా సెంటర్ నందు ఆదివారం జి.కొండూరు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో. ఆర్యవైశ్యుల ఇలవేల్పు అయిన శ్రీ కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జి. కొండూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మోహన్ రావు,కార్యదర్శి ఒంగోలు మాణిక్యలరావు మరియు ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు శ్రీ కన్యకా పరమేశ్వరి చిత్రపటాన్ని పెట్టి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చల్లని, మజ్జిగ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మోహన్ రావు మాట్లాడుతూ శ్రీ కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు సందర్భంగా వేసవి దాహాన్ని తీర్చేటందుకు ఎండాకాలం వెళ్లే వరకు ప్రతిరోజు చల్లని, మజ్జిగా తీర్థ ప్రసాదాలతో పాటు చల్లని తాగు నీటిని బాటసారులకు అందించడం జరుగుతుందని మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా మైలవరం నియోజవర్గం బిసి సెల్ నాయకులు పటా పంచుల నరసింహారావు పాల్గొని ఆర్యవైశ్య సంఘం నాయకులకు సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.ఉమామహేశ్వరరావు, యస్.ప్రసాదు రావు,దుర్గాప్రసాద్, దార నరసింహారావు,రామకృష్ణ ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ పంచాయతీ ఈవో, సమాజ సేవకులు కొండేటి సుభాష్ చంద్రబోస్ కన్నుమూత.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం ఏప్రియల్ 26.** పోడూరు మండలం వేడంగి కి చెందిన విశ్రాంత పంచాయతీ కార్య నిర్వహణాధికారి సమాజ సేవకులు కొండేటి సుభాష్ చంద్రబోస్ (84) గుండెపోటుకు గురై భీమవరం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం కన్నుమూశారు. కొండేటి సుభాష్ చంద్రబోస్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులు వేడంగి లోని ఆయన స్వగృహానికి తరలించారు.అయన మరణ సమాచారం తెలుసుకున్న పలువురు గ్రామ ప్రముఖులు, వివిధ సంఘాల సభ్యులు స్థానిక నాయకులు సుభాష్ చంద్రబోస్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. మేడంకి గ్రామపంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగ జీవితం ప్రారంభించిన సుభాష్ చంద్రబోస్ మండలంలోని వివిధ గ్రామపంచాయతీ లలో వలందించారు. పదోన్నతి లభించడంతో పంచాయతీ కార్య నిర్వహణ అధికారిగా పనిచేసి 2004లో పోడూరు మండలం పండిత విల్లూరులో పదవి విరమణ పొందారు. పదవి విరమణ అనంతరం ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ కార్యదర్శిగా ఆధ్యాత్మిక సేవలు అందించారు. స్థానిక కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గ్రామ పెద్దగా సమాజ సేవచేసిన అయన స్థానిక హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. సుభాష్ చంద్రబోస్ తండ్రి కొండేటి కృష్ణమూర్తి స్వాతంత్ర్య సమరయోధునిగా కీర్తి పొందారు. సుభాష్ చంద్రబోస్ కు ఒక కుమారుడు ముగ్గురు కుమార్తెలు కాగా కుమారుడు శ్రీనివాస నాగకృష్ణమూర్తి ఆచంట మండలం పెనుమంచిలి సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు.పలువురు అతనిని కలిసి పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు.

## ప్రశాంతంగా కొనసాగిన దేవర ఉత్సవాలు

ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి



**ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలంలోని కర్మల వారిపల్లి గ్రామంలో జరుగుతున్న దేవర ఉత్సవాల తొలి రోజు కార్యక్రమాలు శాంతియుత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యాయని ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. రాత్రంతా నిర్వహించిన ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా సాగాయి. ఉత్సవాల సందర్భంగా గ్రామంలోని పెద్దమ్మ మండపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, భక్తుల రద్దీతో కారమలవారిపల్లి సందడిగా మారింది.

# ప్రజాజ్యోతిన్యూస్ సాలూరు

**ఖాతాదారులకు ఇబ్బందులు లేకుండా జ-ఖ్జ ప్రక్రియ వేగవంతం చేయాలి**

**ఖాతాదారులకు అసౌకర్యం లేకుండా సేవలు అందించాలి**

**జ-ఖ్జ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి**

**ఆదివారం కూడా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అభినందనలు**

**డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున**

**సాలూరు, ఏప్రిల్ 26:** ఖాతాదారులకు ఇబ్బందులు లేకుండా జ-ఖ్జ ప్రక్రియ చెయ్యాలిని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. సాలూరు డీసీసీబీ బ్రాంచ్‌ను ఆదివారం ఆకస్మికంగా సందర్శించి, బ్యాంకులో జరుగుతున్న జ-ఖ్జ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ, =దీ× మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఖాతాదారు తప్పనిసరిగా జ-ఖ్జ ప్రక్రియను పూర్తి చేసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే కొంతమంది ఖాతాదారులు ఇంకా ఈ ప్రక్రియలో వెనుకబడి ఉండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శనివారం, ఆదివారం సెలవు రోజుల్లో కూడా ప్రత్యేకంగా సేవలు అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. బ్యాంకులో జరుగుతున్న జ-ఖ్జ ప్రక్రియను స్వయంగా పరిశీలించిన చైర్మన్, ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఖాతాదారుని చేరుకునే విధంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపం కారణంగా జ-ఖ్జ పూర్తి చేయని ఖాతాదారులు ఎక్కువగా ఉన్నారని, అందువల్ల గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.



ఖాతాదారుల సందేహాలను తక్షణమే నివృత్తి చేస్తూ, స్నేహపూర్వక సేవల ద్వారా బ్యాంకుపై నమ్మకాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. ఆదివారం రోజున కూడా సేవలందిస్తూ బాధ్యతతో పని చేసిన బ్యాంకు

## మేదరి సంఘం అభివృద్ధి ,సంక్షేమం పై కృషి చేస్తా

**రాష్ట్ర మేదరి సంఘం కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు**



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** విజయవాడ న్యూ ఆర్.ఆర్ పేటలోని ఆర్కే కన్వెన్షన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ మేదరి (మహేంద్ర) సంఘం కార్యవర్గం నిర్వహిం చిన తొలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేదరి సంఘం అభివృద్ధి , సంక్షేమం పై కృషి చేస్తానన్నారు. మేదర కార్పొరేషన్‌లో ఎన్టీఆర్ జిల్లా నుంచి ఇద్దరు కార్పొరేషన్ డైరెక్టర్లు నియమించబడే విధంగా విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)గ సహకారంతో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మేదరి సంఘం కోసం ప్రత్యేకంగా. కళ్యాణ మండపం నిర్మాణం అవసరమని , అవసరమగు నిధుల గురించి ఈ సందర్భంగా మేదరి సంఘ సభ్యులు తెలిపారు.దీనికి ఎరుబోతు రమణారావు సానుకూలంగా స్పందించి తన వంతు సహాయంగా రూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) విరాళంగా అందజేస్తానని ప్రకటించారు.

## వేసవి దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పొందూరు మండల కేంద్రంలో స్థానిక అగ్రహారం వీధి కూడలి ఆటో స్టేండ్ వద్ద ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. దివంగత ప్రము ఖులు పాలిశెట్టి సూర్యం, పాలిశెట్టి అప్పల రాజుల జ్ఞాపకార్ధం. పాలి శెట్టి వెంకట ప్రసాద్, వాణి,వారి కుమారుడు వివేక్ ల ఆర్థిక సాయంతో ఈ కేంద్రం ప్రారంభమైంది.డాక్టర్ ఐ.ఆలీషా, డాక్టర్ రమ్యా ప్రియాంక దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇటువంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగప డతాయన్నారు. ప్రజలు ,బాటసారులు ప్రయాణించే సమయాల్లో ప్రజల దాహాన్ని తీర్చాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ చలివేంద్రం లో మజ్జిగ,వాటర్ మిలన్ అందజేయడం జరుగుతుందన్నారు. వేసవికాలం రెండు నెలలు వీటిని అందజేసా_ మన్నారు. మార్కెట్ ఆవరణలో మరో చలివేంద్రం: స్థానిక మహారాజా మార్కెట్ ఆవరణలో చినబం డార్లమ్మ తల్లి ఆలయం సమీపంలో వర్తకుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు.గుడ్ల సాయి రాజు,గుంటుకు రాము తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చాగలమర్రిలో ఇంటిగ్రేటెడ్ వాటర్ సొల్యూషన్స్ ప్యూరిఫై వాటర్ మిషన్ అతి తక్కువ ధరకే అమ్మబడును

**చాగలమర్రి , ఏప్రిల్ 26( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** హైదరాబాద్ వారి ఇంటిగ్రేటెడ్ వాటర్ సొల్యూషన్స్ ఇప్పుడు నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో గురు వాటర్ సొల్యూషన్స్ వారు మండల ప్రజలకు డిస్ట్రిబ్యూటర్ గా అందిస్తున్నారు.కాపర్ , ఆల్కాలిన్ రెండిటితో కలిపిన ప్యూరిఫై వాటర్ ప్రతి ఒక్కరి ఇంట్లో ఉండేలా చూసుకోవాలని సూచించారు.డిస్ట్రిబ్యూటర్ వందవాసి శివయ్య మాట్లాడుతూ మా వద్ద ఉన్న ఇంటిగ్రేటెడ్ ప్యూరిఫై వాటర్ మిషన్ లో గూగుల్ లో కొలత ఎంత ఉండాలి అని సెర్చ్ చేసి మీ వాటర్ టిడిఎస్ మా దగ్గర ఉండే వాటర్ టీడీఎస్ చెక్ చేసుకొని మిషన్ కొనగలరని ఆయన తెలిపారు.అదే విధంగా చాగలమర్రి పట్టణములో బజాజ్ ఫైనాన్స్ సౌకర్యం ఎం.బి ఎలక్ట్రానిక్స్ నందు కలదని తెలిపారు.ఒక్కొక్క ప్యూరిఫై వాటర్ మిషన్ ధర కేవలం




16,500/- మాత్రమేనని ప్రతి 4 నెలలకు ఒక సారి ఉచితంగా మీ ఇంటి వద్దకే వచ్చి సర్వీస్ చేయబడును అని తెలిపారు.డిస్ట్రిబ్యూటర్ అడ్రస్ న్యూ శ్రీ లక్ష్మీ బేకరి కాంప్లెక్స్ లో 4వ రూమ్ లో ఇంటిగ్రేటెడ్ వాటర్ మిషన్ లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు : 9704016826 , 9440546477.

## జనాభా నమోదు దేశాభివృద్ధికి పునాది - డిఆర్ఓ గంగాధర్ గౌడ్



**బాపట్ల ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దేశ ఆర్థికాభివృద్ధి, సమగ్ర ప్రణాళికలకు జనాభా గణాంకాలు కీలకమని, ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా 2027 జనాభా నమోదు ప్రక్రియలో పాల్గొనాలని జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్ పిలుపునిచ్చారు. జనాభా నమోదు దేశ అభివృద్ధి దిశగా అత్యంత ముఖ్యమైన ప్రక్రియ అని జిల్లా రెవెన్యూ అధికారి పేర్కొన్నారు. జనాభా- 2027 సెల్ఫ్ ఎన్యుమరేషన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం బాపట్ల పట్టణంలో నిర్వహించిన 5కే రన్ ర్యాలీని ఆయన డీఎస్‌డీవో శ్రీనివాసరావుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా జనాభా నమోదు ప్రక్రియలో పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. సెల్‌ఫోన్ ద్వారానే కూడా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఖచ్చితమైన జనాభా గణాంకాలు ప్రభుత్వానికి ప్రజల అవసరాలను అర్థం చేసుకుని సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించేందుకు దోహదం చేస్తాయని చెప్పారు. జనాభా లెక్కల ఆధారంగా విద్య, ఆరోగ్యం, గృహనిర్మాణం, ఉపాధి వంటి రంగాల్లో సరైన విధానాలు అమలు చేయడం సాధ్యమవుతుందని, దీంతో ప్రాంతాల మధ్య అసమానతలు తగ్గి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2027 జనాభా లెక్కల సేకరణకు జిల్లాలో ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. మే 1 నుంచి ఇంటింటికీ అధికారులు వచ్చి వివరాలు సేకరిస్తారని, ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వరకు వెళ్లి తిరిగి మున్సిపల్ హై స్కూల్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థుల్లో బాలుర విభాగంలో ఏ.నవీన్ కుమార్ రెడ్డి, పి.కార్తిక్, వై.సతీష్, బాలికల విభాగంలో బ్రహ్మశ్రీ, అశ్వని, అలాగే 52 ఏళ్ల బి.శ్రీనివాసరావును డిఆర్ఓ మెడల్స్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార శాఖ ఏడి పివి రమణ, మున్సిపల్ డి ఈ కృష్ణారెడ్డి,టిపిఓ మల్లికార్జున్, అధికారులు, పీఈటీలు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## చాగలమర్రి లో వైభవంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జయంతి

**చాగలమర్రి , ఏప్రిల్ 26 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అయిన వాసవిమాత జయంతి వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. మహిళలు వేకువజామునే ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి రాధాకృష్ణ ఆధ్వర్యములో అమ్మవారికి విశేష పూజలు జరిపించారు. కైప వెంకట నరసింహ శాస్త్రి ఆధ్వర్యములో అమ్మవారికి పంచామృత అభిషేకములు ఉభయధారులచే అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కారక్రమంలో ఉభయదారులుగా తొమ్మండ్రు బద్రీనాథ్ , జగదీష్ కుమార్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.అమ్మవారి చీరలు సవాలు వేసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె




లక్ష్మీనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు , ప్రధాన కార్యదర్శి కూరపాటి రామకృష్ణ వరప్రసాద్ , కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## డిజిల్ పెట్రోల్ కొరతను కూటమి ప్రభుత్వం నివారించాలి.

**వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ డిమాండ్.**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి. ఏప్రియల్ 26.** రాష్ట్రంలో ఏర్పడిన డిజిల్ పెట్రోల్ కొరత వలన రవాణా, వ్యవసాయ రంగాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూటమి ప్రభుత్వం నివారించాలని వై యస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాధ ఉమా మహేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే ఈ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తాం అంటూ చంద్రబాబు లోకేష్ లు హామీ ఇచ్చారని ఇప్పుడు ధరలు తగ్గించకపోగా పెరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏ పెట్రోల్ బంక్ లు చూసినా నో స్టాక్ అంటున్నారని డిజిల్, పెట్రోల్ విపరీతంగా కొరత ఏర్పడంతో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు.. గతంలో ఎన్నడూ లేనివిధంగా డిజిల్ పెట్రోల్ కొరతతో ప్రజలు పాట్లు పడుతుంటే... అధికారులు ఏమో డిజిల్ పెట్రోల్ నిల్వలు ఉన్నాయి అంటూ ప్రకటనలు ఇస్తున్నారని జోగాధ విమర్శించారు.రబీ కోతల సీజన్ కారణంగా డీజిల్ వాడకం ఎక్కువగా ఉండటంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. డిజీల్ పెట్రోల్ కోరత ను నివారించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని జోగాడ ఉమామహేశ్వరరావు ఆ ప్రకటనలో కోరారు.

## గ్రామ దేవత ఉత్సవాలకు 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ సాయి గణేష్.

**తే. 27/04/2026.**




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్. పాతపట్నం శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గారి తనయుడు డాక్టర్ సాయి గణేష్. గ్రామ దేవత ఉత్సవాలకు 10,000/- వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ సాయి గణేష్ పాతపట్నం మండలం పెద్దసిది గ్రామానికి చెందిన చత్రపతి శివాజీ యూత్ మరియు ఆజాద్ అసోసియేషన్ యూత్ ఆహ్వానం మేరకు హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవాలకు కమిటీ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు తనయుడు డాక్టర్ మామిడి సాయి గణేష్ ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో ఈ నెల 28 నుండి వేసవి శిక్షణ శిబిరం గ్రంధాలయాధికారిణి వర్దనపు శాంత కుమారి.

**పాలకొల్లు.ప్రజా జ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 26** పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వారి ఉత్తర్వుల మేరకు పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో ఈనెల 28 నుండి జూన్ 6 వ తేదీ వరకు విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించబడుతుందని గ్రంథాలయాధికారిణి వర్ధనపు శాంతకుమారి తెలిపారు. శిక్షణ శిబిరంలో ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు చేపట్టే కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులు శిక్షణ శిబిరానికి హాజరై వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యాస రచన, చిత్రలేఖనం యోగ చదరంగం క్యారమ్స్ వంటి వాటితో పాటు క్విజ్ బొమ్మలు తయారీ వంటి కార్యక్రమాలు పుస్తకముల ప్రదర్శన రచయితల పరిచయాలు కథలు వినిపించడం నీతి కథలు దేశభక్తి గీతాలు వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. శిక్షణా శిబిరం ముగింపు సమయంలో వివిధ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు, దృవ పత్రములు అందజేయబడతాయని శాంతకుమారి తెలిపారు. ఇందుకు గ్రంధాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు సహకరిస్తారని శాంతకుమారి తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చింతూరు డివిజన్ కమిటీ ఎన్నిక



**కూనవరం ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో జర్నలిస్టుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శిరీష దేవి పాల్గొని జర్నలిస్టులకి అందరికీ అండగా ఉంటానని ఆమె భరోసా ఇచ్చారు. అలాగే ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, మరియు మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి,అతిధులుగా హాజరయ్యారు, అనంతరం కమిటీల ఏర్పాటు జరిగింది. జిల్లాలో కమిటీలు జరిగింది 17 మందితో కమిటీ ఏర్పాటు చేశారు.చింతూరు డివిజన్ కి సంబంధించి 10మంది కమిటీ సభ్యులతో ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా ఎస్.కె ఇబ్రహీం (వార్త ) కార్యదర్శి సత్య ట్రెజరీ చెలికాని బాలు(జనస్వరం) గౌరవ అధ్యక్షులు కుంజా అనిల్ (త్రివర్ణభూమి ) ఉపాధ్యక్షులు కె కిరణ్ బాబు (ప్రజా జ్యోతి) ఎం వెంకట్రావు(జ5) ఎన్నుకోవడం జరిగింది. తోటి మీడియా మిత్రులు వీరికి అభినందనలు తెలియజేశారు.

# ఇంధన సరఫరాపై ఎలాంటి కొరత లేదు ప్రజలు ఆందోళన చెందవద్దు

**బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు -- నిరంతర పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం: జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ**

**ఇంధన సరఫరాకు సంబంధించి ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్ 1967**

**మదనపల్లి కంట్రోల్ రూమ్ నంబర్ 08571-293001**

**మదనపల్లి, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** మదనపల్లి కలెక్టరేట్‌లోని కోర్టు హాలులో ఆదివారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ పాత్రికేయుల సమావేశం నిర్వహించి జిల్లాలో డీజిల్, పెట్రోల్ సరఫరా పరిస్థితిపై స్పష్టతనిచ్చారు.జిల్లాలో డీజిల్, పెట్రోల్ మరియు హై స్పీడ్ పెట్రోల్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేదని, కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా చిన్న అంతరాయాలు వచ్చినప్పటికీ అవి పూర్తిగా నియంత్రణలో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరానికి మించిన ఇంధనం కొనుగోలు చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (ఎచ్ పి సి ఎల్), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) ప్రతినిధులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి, రాష్ట్రవ్యాప్తంగా ఇంధన సరఫరా పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. ఎక్కడా కొరత తలెత్తకుండా సమన్వయం పెంచుతూ సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు ఆయిల్ కంపెనీలు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో పరిస్థితిని కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తున్నామని, జిల్లా సరఫరా అధికారి (డీఎస్ఓ) ఆధ్వర్యంలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయి అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పెట్రోల్ బంకులను తనిఖీ చేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.ప్రత్యేకంగా బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి ఘటనలు గమనించినట్లయితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ అవసరాలు, విద్యుత్ వినియోగం పెరగడం వల్ల ఇంధన డిమాండ్ పెరిగినప్పటికీ జిల్లాలో పెద్దగా ఇబ్బందులు లేవని తెలిపారు. ముందస్తు జాగ్రత్త చర్యలుగా అన్ని పెట్రోల్ బంకులకు సరిపడా నిల్వలు ఉండేలా ఆయిల్ కంపెనీలతో సమన్వయం కొనసాగుతున్నట్లు వెల్లడించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కూడా ఇంధన సరఫరాపై సమీక్ష జరిగి, అన్ని జిల్లాల్లో నిరంతర మానిటరింగ్ చేయాలని ఆదేశాలు జారీ అయినట్లు తెలిపారు. జిల్లాలో ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి 24 గంటల పాటు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ -- ఇంధనం సమృద్ధిగా అందుబాటులో ఉన్నందున ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, అవసరానికి మించి కొనుగోలు చేయకుండా సహకరించాలని కోరారు.ఇంధన సరఫరాకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1967 ను సంప్రదించాలని తెలిపారు. అలాగే మదనపల్లి కంట్రోల్ రూమ్ నంబర్ 08571-293001 ద్వారా కూడా డీజిల్, పెట్రోల్ సమస్యలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు.జిల్లాలో ఎలాంటి అంతరాయం లేకుండా డీజిల్, పెట్రోల్ సరఫరా కొనసాగుతుందని జాయింట్ కలెక్టర్ మరోసారి స్పష్టం చేశారు



# క్రీడలతో ఒత్తిడి తగ్గుతుంది - ఎస్పీ ఉమామహేశ్వం

**బాపట్ల ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాల పెంపుకు దోహదం చేస్తాయని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ అన్నారు. యువత బెట్టింగ్ మాయకు దూరంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాపట్ల పోలీస్ మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా బ్యాట్ పట్టి మైదానంలోకి దిగి షాట్లు ఆడుతూ సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపారు.అనంతరం మాట్లాడుతూ, క్రీడల వల్ల పని ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బందికి విశ్రాంతి సమయం తక్కువగా ఉండటంతో ఒత్తిడి పెరుగుతుందని, అలాంటి పరిస్థితుల్లో క్రీడలు ఉపశమనం కలిగిస్తాయని చెప్పారు.జిల్లా పోలీస్ సిబ్బంది మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించేందుకు ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో చీరాల, బాపట్ల, రేపల్లె సబ్ డివిజన్లతో పాటు ఏఆర్, హెడ్‌క్వార్టర్స్ జట్లు పాల్గొంటున్నాయని, ప్రతి ఆదివారం మ్యాచ్‌లు జరుగుతాయని వెల్లడించారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచిస్తూ, సమిష్టి భావన పెంపొందించుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. క్రీడలు ఆడటం, వీక్షించడం మంచిదే కాని వాటిపై బెట్టింగ్‌లకు పాల్పడటం ప్రమాదకరమని హెచ్చరించారు. ఐపీఎల్ సీజన్ నేపథ్యంలో యువత బెట్టింగ్ వైపు ఆకర్షితులవుతున్నారని, అది జీవితాలను నాశనం చేసే ప్రమాదం ఉందని తెలిపారు.బెట్టింగ్‌లపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువత క్రీడలను క్రీడాస్ఫూర్తితోనే చూడాలని, జూదంగా మార్చుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ చంద్రమౌళి, ఎస్పీ సిఐ నారాయణ, ఇన్స్పెక్టర్లు రాంబాబు, ప్రేమయ్య, ఆర్.ఐలు మౌలుద్దీన్, శ్రీకాంత్, సిఐలు రాంబాబు, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కాట్రేనికోన మండలం లో పెట్రోలు బంకులు తనిఖీ చేసిన తహసీల్దార్

**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బీ ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం పరిధిలోగల రెండు పెట్రోల్ బంకులు ఈరోజు తనిఖీ చేయడం జరిగింది. 1.శివ శంకర ఏజెన్సీ కాట్రేనికోన గ్రామం ఉ మండలం. స్టాకు వివరములు సాయంత్రం 6 గంటలకు డీజిల్ 1352 లీటర్లు నిల్వ మరియు పెట్రోలు 2517 లీటర్లు నిల్వ 2.వరలక్ష్మి ఏజెన్సీ కందికుప్ప గ్రామం కాట్రేనికోన మండలం. స్టాక్ వివరములు సాయంత్రం 6 గంటలకు డీజిల్ 2819 లీటర్లు నిల్వ పెట్రోలు 8189 లీటర్లు నిల్వ కలిగి ఉన్నవి. శ్రీ జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం మొదటి ప్రియారిటిగా రైతులకు వరి కోత మిషన్లకు డీజిల్ సరఫరా చేయవలసిందిగా మరియు రెండవ ప్రియారిటి ప్రకారం చెరు వులకు ఇతర వినియోగాలకు అందించవలసిందిగా పెట్రోల్ బంకులు యాజమాన్యం వారికి మరియు సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడమైనది . అలాగే అధిక మొత్తంలో సొమ్ములు వసూలు చేయుచున్నారని వీటి పై ఏ విధమైన కంప్లైంట్ లు వచ్చిన తగు చర్యలు తీసుకుంటారని వారికి సూచనలు చేయడం జరిగింది. అలాగే రైతులకు వరి కోత మిషన్లు డీజిల్ కొరకు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వారి నుండి ఆమోదపత్రము మరియు అలాగే చెరువులకు సంబంధించి విలేజ్ అసిస్టెంట్ వారి నుండి ఆమోదపత్రములు బంక్ వారికి అందజేసిన ఎడల వారికి ప్రియారిటి ప్రకారం డీజిల్ అందించబడునని ప్రస్తుతం డీజిల్ మరియు పెట్రోలు ఏ విధమైన కొరత ఉండి ఉండలేదని, అధిక మొత్తంలో నిల్వలు చేసుకోవడం వల్ల స్టాకు లేదని అపోహలు కలిగించుచున్నారు . స్టాకు ఎప్పటికప్పుడు వచ్చుటకు జిల్లా యంత్రాంగం తగు చర్యలు తీసుకుంటున్నారని ప్రజా ప్రతినిధులకు మీడియా మరియు పాత్రికేయుల ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరరు




## గుంతకల్లు మండలంలో పెట్రోల్, డీజిల్ కొరతలేదు, సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను నమ్మవద్దు:

తాసిల్దార్ రమాదేవి



**గుంతకల్లు ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం నందు గల 13 పెట్రోల్ బంకులలో పెట్రోల్ మరియు డీజిల్ కొరతలేదని. తగినంత స్టాకు ఉన్నదని ప్రజలు సోషల్ మీడియాలో వస్తున్న కథనా లను నమ్మవద్దని, పెట్రోల్ మరియు డీజిల్ విషయంలో ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని గుంతకల్లు మండలం తాసిల్దార్ రమాదేవి ఓ ప్రకటనలు తెలియజేయడ మైనది. డీజిల్ ట్యాంకులు నేడు పెట్రోల్ బంకులకు చేరుతాయి కావున డీజిల్ విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అలాగే పెట్రోల్ బంకు వారు బ్లాక్ లో గానీ, అధిక ధరలకు గానీ అమ్మకుండా నిరోధించు టకు పౌరసరఫరాల శాఖ సిబ్బంది, రెవెన్యూ మరియు పోలీసు వారితో టీమ్స్ వేసి నిరంతర నిఘాను ఏర్పాటు చేయడం మైనదని ఆమె తెలిపారు.

## లికోడి పందేలపై పోలీసుల దాడులు ఐదుగురు అరెస్టలి



**ప్యాపిలి ప్రజాజ్యోతి ఏప్రిల్ 26:** జిల్లాలోని ప్యాపిలి మండలం పోతుదొడ్డి గ్రామంలో కోడి పందేలపై పోలీసులు దాడులు నిర్వహించి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఎస్సై నాగార్జున ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో పందేలు నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఆదివారం ఎస్సై వెల్లడించిన వివరాల ప్రకారం, కోడి పందేలు జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పెనుగొండ రవికుమార్ (32), మునుగుల రామాంజనేయులు (38), నాగప్ప, మఠాకుల రామకృష్ణ (30) తదితరులను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి 8 బైక్‌లు, 4 కోడి కత్తులు, 3 పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇక పోతుదొడ్డి, కలచట్ల, మెట్టుపల్లి, గోసనపల్లి, లక్ష్మీపల్లి గ్రామాలకు చెందిన సురేశ్, రవి, నాగరాజు, రాము, డోన్ పట్టణానికి చెందిన యెరుకలి నాగరాజు తదితరులు పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

## సెల్ ఫోన్ చూస్తూ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసిన వన్ టౌన్ సిఐ మనోహర్



**గుంతకల్లు ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని భాగ్యనగర్, ఎస్ జె పి హై స్కూల్ వెనుక సమీపంలోని బయలు ప్రదేశంలో సెల్ ఫోన్ లో చూస్తూ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్నారని రాబడిన సమాచారం మేరకు గుంతకల్లు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సి ఐ మనోహర్ మరియు సిబ్బంది ఆధ్వర్యం లో ఆదివారం దాడులు నిర్వహించి గుంతకల్లు పట్టణం కు చెందిన మునాఫ్, రఘునాథ్ ప్రసాద్, అచ్యుత హరికృష్ణ అను ముగ్గురు బెట్టింగ్ రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 2,75,000/- రూపాయలు, మరియు ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీన పరచుకోవడం అయినది. క్రికెట్ బెట్టింగ్ అనేది ఒక జూదం. డబ్బులకు ఆశపడి అనవసరంగా క్రికెట్ బెట్టింగ్ జోలికి వెళ్లి ఆర్థిక ఇబ్బందులు పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, గుంతకల్లు పట్టణంలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్, మట్కా, గ్యాంబ్లింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం మీకు తెలిసినట్లయితే గుంతకల్లు పోలీస్ వారికి సమాచారం తెలియజేయండి మీ పేర్లు గోప్యంగా ఉంచబడును అని గుంతకల్లు ఒకటవ పట్టణ పోలీస్ సిఐ మనోహర్ ప్రజలకు తెలిపారు.

## ఏపీబిజేప అన్నమయ్య జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి గా రమేష్ బాబు



**అన్నమయ్య జిల్లా ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** ఏపీబిజేఏ అన్నమయ్య జిల్లా కార్యవర్గ -2026 ఎన్నికలు శనివారం నామినేషన్ ప్రక్రియ, ఆదివారం ఎన్నికలు నిర్వహించగా అందులో ప్రధాన కార్యదర్శి గా సి.రమేష్ బాబు ను కమిటీ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ బిజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి సి రమేష్ బాబు మాట్లాడుతూ నా పైన నమ్మకంతో ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకున్నందుకు జర్నలిస్ట్ సమస్యలపై వారి సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. జిల్లా లో యూనియన్ కు బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తానన్నారు. కమిటీ సభ్యులకు, రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# డీజిల్ పెట్రోల్ అధిక రేట్లకు అమ్ముతున్న డీలర్ల పై చర్యలు తీసుకోవాలి

**డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని**

**ద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి**డీజిల్ పెట్రోల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు ఆదివారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ...... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు నిత్యం అవసరమైన డీజిల్ పెట్రోల్ కొరత తీర్చడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు అలాగే ఐఓసీ డీలర్ల డీజిల్ పెట్రోల్ లేదని నోటీస్ బోర్డుఏర్పాటు చేసి రాత్రి సమయంలో అదనపురేట్లతో బ్లాక్ మార్కెట్లో అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న బ్లాక్ మార్కెట్ మాఫియాగాలను మార్కెట్ మాఫియా గార్లపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటి అని వారన్నారు పెట్రోల్ బంకుల్లో రాత్రి సమయాలలో క్యాన్లకు నింపుతూ వారి దగ్గర నుండి కమిషన్ తీసుకుంటూ బ్లాక్ మార్కెట్లో అధిక రేట్లకు అమ్ముకునే దానికి బంకు యాజమాన్యాలు సహకరించడం చూస్తుంటే పెట్రోల్ బంక్ యాజమాన్యాలు బ్లాక్ మార్కెట్లు అమ్ముతున్న డీలర్లకు వారు సహకరించడం చూస్తుంటే వారు వీరు ఇద్దరు కలిసి ప్రజల దగ్గర నుండి అదును చూసి దోచుకోవడం చాలా సిగ్గుచేటు అన్నారు పెట్రోల్ బంక్ బంధువులకు డీజిల్ పెట్రోల్ పడితే మిగతా సంబంధించిన ఆటోలు టాటా ఏసీలు టూ వీలర్స్ బైక్లు లారీలు వంటి వాహనాలు ఏదో ఒక రకంగా కార్మికులకు ప్రజలకు అవసరమయ్యే వాహనాలు అలాంటి వాహనాలు కు డీజిల్ పెట్రోల్ లేకపోతే ఇంకా ఇబ్బంది పడతారు ఒకసారి జిల్లా అధికారులు సంబంధించినటువంటి అధికారులు ఆలోచించాలని వారు తెలిపారు అలాగే ప్రతి వాహనం ఏదో ఒక ఫైనాన్స్లో పెట్టుకొని నెలవారు కంతులు కట్టవలసిన పరిస్థితి మరియు ఇంటి బాడుగులు కరెంటు బిల్లులు ఈ విధంగా అనేక కుటుంబాలు ఉంటే వాహనదారులు ఏ విధంగా ఇబ్బంది పడతారో కేంద్ర ప్రభుత్వం వారు మీదే ఆలోచించాలని వారు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రజలకు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని డీజిల్ పెట్రోల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు అలాగే పెట్రోల్ డీజిల్ మాఫియా బంకులలో అంగడిలలో ఎటువంటి అనుమతులు లేకుండా నిలువ ఉంచుకొని అధిక రేట్లు అమ్ముకోవడం జరుగుతుందని ఇలాంటి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని వారుడిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్, రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, యువరాజ్, ప్రసాద్ రెడ్డి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.




# అవసరానికి మించి ఇంధనం కొనొద్దు: జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట హెచ్చరిక

**బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు -- జిల్లా వ్యాప్తంగా 96 పెట్రోల్ బంకులు సేవలో**

**బాపట్ల ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో ఇంధన సరఫరా సమృద్ధిగా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అవసరానికి మించిన పెట్రోల్, డీజల్ కొనుగోలు చేయవద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, ఐఏఎస్ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఇంధనాన్ని దుర్వినియోగం చేయడం, బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ మార్పిడి వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష నిర్వహించగా, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు రాష్ట్రంలో ఇంధన కొరత లేదని స్పష్టం చేశాయని తెలిపారు. సరఫరాను మరింత పెంచే చర్యలు కొనసాగుతున్నాయని, త్వరలో పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి చేరుకుంటుందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 96 పెట్రోల్ బంకులు పనిచేస్తున్నాయని, ఎక్కడా కొరత రాకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. రెవెన్యూ, పోలీస్ శాఖల సంయుక్త బృందాలు బంకులను తనిఖీ చేస్తున్నాయని, ఆయిల్ కంపెనీలు మరియు గ్యాస్ ఏజెన్సీలతో సమన్వయం ద్వారా నిల్వలు సమృద్ధిగా ఉంచుతున్నామని వివరించారు. వ్యవసాయం, ఆక్వాకల్చర్ వంటి కీలక రంగాలకు ఇంధన సరఫరాకు ప్రాధాన్యత ఇస్తున్నామని, రైతులు అవసరమైతే మండల తహశీల్దార్ లేదా గ్రామ స్థాయి వీఆర్ఓ ద్వారా అనుమతి పొందవచ్చని సూచించారు. ప్రజలకు ఎక్కడైనా సమస్యలు తలెత్తితే కంట్రోల్ రూమ్ నంబర్ 9493247765 కు సమాచారం అందించాలని కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్ బాపట్ల మండలంలోని కర్లపాలెం రోడ్డులోని హెచ్‌పీ పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేసి, నిల్వలు మరియు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ ఆర్. జమీర్ బాషా తదితర అధికారులు పాల్గొన్నారు.



## దీదీ రాజ్యంలో ప్రజాస్వామ్యం ఖూనీ

**న్యూఢిల్లీ:** పశ్చిమ బెంగాల్‌లో ఒక కాంగ్రెస్ కార్యకర్త హత్యకు గురికావడం దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. ఈ ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో ఉన్నది ప్రజాస్వామ్యం కాదని, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) గూండారాజ్ నడుస్తోందని ఆరోపించారు.

**దారుణ హత్య.. ఆవేదనలో రాహుల్**

అసన్సోల్‌లో కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న దేబ్‌దీప్ ఛటర్జీ అనే కార్యకర్తను పోలింగ్ అనంతరం కొందరు దుండగులు దారుణంగా కొట్టి చంపారు. ఈ ఉదంతంపై 'ఎక్స్' వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ.. ఇదొక అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. ఛటర్జీ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఆయన, అధికార టీఎంసీ పార్టీకి చెందిన గూండాలే పక్కా ప్రణాళికతో ఈ దారుణానికి ఒడిగట్టారని ఆరోపించారు.

**ప్రజాస్వామ్యం కాదు.. గుండారాజ్**

బెంగాల్‌లో ప్రజాస్వామ్యం కనుమరుగైందని, కేవలం టీఎంసీ గూండాల రాజ్యమే నడుస్తోందని రాహుల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఓటింగ్ ముగిశాక ప్రత్యర్థుల గొంతు నొక్కడం, దాడులు చేయడం, భయభ్రాంతులకు గురిచేయడమే టీఎంసీ నైజంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ హింసను ప్రోత్సహించలేదని, తాము రాజ్యాంగబద్ధమైన మార్గంలోనే నడుస్తామని అన్నారు. ఇదే తమ వారసత్వం, సంకల్పం అని ఆయన పేర్కొన్నారు.

**కఠిన శిక్ష పడాల్సిందే**

ఈ హత్యాకాండకు పాల్పడిన దోషులను తక్షణమే అరెస్టు చేసి, అత్యంత కఠినంగా శిక్షించాలని రాహుల్ డిమాండ్ చేశారు. బాధితుని కుటుంబానికి పూర్తి భద్రత కల్పించడంతో పాటు తగిన నష్టపరిహారం చెల్లించాలన్నారు. అసన్సోల్ నార్త్ అభ్యర్థి ప్రసేన్‌జిత్ పుటండికి అత్యంత సన్నిహితంగా పనిచేస్తున్న దేబ్‌దీప్‌పై టీఎంసీ అనుబంధ దుండగులే ఈ దారుణ దాడికి పాల్పడ్డారని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. భారతదేశ అహింసా సిద్ధాంతానికి మచ్చ తెస్తున్న ఇటువంటి నీచ రాజకీయాలకు తాము తలొగ్గేది లేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# క్యూ టీవీ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్





**27/04/2026.**

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్. పాతపట్నం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో కోడి రామ్మూర్తి స్టేడియంలో క్యూ టీవీ మీడియా ఛానల్ మూడవ వార్షికోత్సవం లో భాగంగా క్యూ టీవీ మేనేజింగ్ డైరెక్టర్ సౌమ్య సంపత్ రావు ల ఆహ్వానం మేరకు ఆదివారం జరుగుతున్నటువంటి క్యూ టీవీ మీడియా మూడవ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు, శ్రీకాకుళం శాసనసభ్యులు గోండు శంకర్, ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్, ప్రముఖ సినీ గేయ రచయిత గజల్ శ్రీనివాస్ లు పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమానికి సినీ సింగర్స్ గీతామాధురి, శ్రీకృష్ణ, ధనుంజయ, సౌమ్య, భరద్వాజ లు పాల్గొని పాటలు పాడుతూ కార్యక్రమాన్ని ఉత్సాహంగా కార్యక్రమాన్ని ముందుకు నడుపుతున్నారు.

# మహిళలపై అత్యాచారాలకు పాల్పడే దుర్మార్గులను శిక్షిస్తాం

మహిళలపై అత్యాచారాలు, హింసకు పాల్పడే దుర్మార్గులను మే 4 తర్వాత అధికారంలోకి వచ్చే బంగాల్‌లోని బీజేపీ ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బంగాల్‌లోని బోంగావ్‌లో రెండో విడత పోలింగ్‌కు మోదీ ప్రచారం నిర్వహించారు. సందేశ్‌ఖాలీ బాధితురాలికి, ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలి తల్లికి బీజేపీ టికెట్లు కేటాయించిందని ఈ సందర్భంగా మోదీ గుర్తుచేశారు. ఈ నిర్ణయం ద్వారా బంగాల్ మహిళల పట్ల బీజేపీకి ఉన్న నిబద్ధత స్పష్టమైందని వ్యాఖ్యానించారు. టీఎంసీ ప్రభుత్వం బంగాల్ మహిళలను హింసించే గూండాలకు అండగా నిలుస్తోందని, ఇకపై దీనిని ప్రజలు సహించబోరన్నారు. టీఎంసీ సృష్టించిన మహా జంగల్ రాజ్ నుంచి బీజేపీ విముక్తి కల్పిస్తుందన్నారు. బంగాల్ ఎన్నికల మొదటి దశలోనే టీఎంసీ అహంకారం బద్దలైందని, రెండో దశ ఎన్నికలు బీజేపీ విజయాన్ని ఖాయం చేస్తాయని మోదీ జోస్యం చెప్పారు. అంతేకాదు 'మా, మాటి, మనుష్' (తల్లి, నేల, ప్రజలు) అనే నినాదానికి టీఎంసీ తూట్లు పొడిచిందని మోదీ ఆరోపించారు. రాష్ట్రాన్ని జంగిల్ రాజ్ నుంచి విముక్తి చేసేందుకు తమ బీజేపీ పార్టీకి ఓటు వేయాలని బంగాల్ ప్రజలను కోరారు. బంగాల్ రెండో దశ పోలింగ్ కోసం ఎన్నికల ప్రచారం చేస్తున్న మోదీ, విజయ్ సంకల్ప్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలమైన ఫలితాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికార టీఎంసీపై విమర్శల వర్షం కురిపించారు. "టీఎంసీ ఇక్కడ తల్లులను ఏడిపించింది. మాతృభూమిని సిండికెట్లు, చొరబాటుదారులకు అప్పగించింది.

## ఏఐటీయూసీ రాష్ట్ర 18వ మహాసభల కార్మిక ప్రదర్శనలో పాల్గొన్న ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా నాయకులు, కార్యకర్తలు

**ఏఐటీయూసీ రాష్ట్ర 18వ మహాసభలు ఏప్రిల్ 26 నుంచి 28 వరకు తిరుపతి లో ఉత్సాహభరితంగా ప్రారంభం అయ్యాయి**




**అన్నమయ్య జిల్లా ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** ఏఐటీయూసీ రాష్ట్ర 18వ మహాసభల సందర్భంగా ఆదివారం నిర్వహించిన భారీ కార్మిక ప్రదర్శనలో అన్నమయ్య జిల్లా నుంచి ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. కార్మిక హక్కుల పరిరక్షణ, కార్మిక వ్యతిరేక విధానాల రద్దు, కనీస వేతనాల అమలు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం, కార్మిక చట్టాల రక్షణ కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రదర్శనలో కార్మికులు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ పాల్గొన్నారని తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలు కార్మిక ఉద్యమానికి కొత్త దిశానిర్దేశం చేస్తాయని, కార్మిక వర్గ సమస్యలపై పోరాటాలకు మరింత బలాన్నిస్తాయని సాంబశివ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా నుంచి వచ్చిన ప్రతినిధులు, కార్యకర్తలు మహాసభలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ జెండా కింద పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని, రాష్ట్ర మహాసభల స్ఫూర్తితో ఉద్యమాలను విస్తరింపజేస్తామని సాంబశివ తెలిపారు.

## నేరాల నివారణ కోసమే కార్డెన్ సెర్చ్-సిఐ బి ఎస్ అప్పారావు,ఎస్సై లక్ష్మి కాంతం



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు ప్రత్తిపాడులో ఆదివారం ఉదయం పలు వీధుల్లో కార్డెన్ సెర్చ్ సిఐ బిఎస్ అప్పారావు,ఎస్సై లక్ష్మి కాంతం నిర్వహించారు. ప్రత్తిపాడు పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు విస్తృతంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిఐ బిఎస్ అప్పారావు,ఎస్సై లక్ష్మికాంతం ఆధ్వర్యంలో ఈగల్ టీం సభ్యులతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని అనుమానాస్పద ప్రాంతాలు,పబ్లిక్ ప్రదేశాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులను విచారించి,వారి వివరాలను నమోదు చేసుకున్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐ బిఎస్ అప్పారావు,ఎస్సై లక్ష్మి కాంతం మాట్లాడుతూ నేరాల నివారణ కోసం ఇలాంటి కార్డెన్ సెర్చ్‌లు తరచూ నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనల గురించి వెంటనే సమాచారం అందించాలని కోరారు. అనుమానిత వాహనాలను తనిఖీ చేసి రికార్డ్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం సభ్యులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మహాభారత యజ్ఞం సందర్భంగా కొలిమి రవిశంకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**రామాపురం ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో నిర్వహిస్తున్న మహాభారత యజ్ఞం సందర్భంగా ఈ నెల 27వ తేదీ సోమవారం ద్రౌపతి కళ్యాణం రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. సరస్వతి పల్లె గ్రామానికి చెందిన క్రీ.శే. కొలిమి రామకృష్ణయ్య గారి జ్ఞాపకార్థం, వారి సతీమణి కొలిమి నారాయణమ్మ , కుమారుడు కొలిమి రవిశంకర్, కోడలు కొలిమి మహేశ్వరి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపడుతున్నారు. ఈ సందర్భంగా రామాపురం మండల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని నిర్వాహకులు కోరారు. మహాభారత యజ్ఞం వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరగనుంది.

## పప్పిరెడ్డి వారి నూతన గృహప్రవేశ వేడుకలలో పాల్గొన్న డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి




**రామాపురం ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** రామాపురం మండలంలోని హసనాపురం గ్రామం పోలువాండ్లపల్లిలో గల పప్పిరెడ్డి రమణారెడ్డి నిర్మించుకున్న నూతన గృహప్రవేశ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో పలువురు మండల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాదం పప్పులు.. ఇలా తిన్నారంటే బంపర్ బెనిఫిట్స్?


మనం సాధారణంగా బాదం పప్పులను నానబెట్టి తింటాము. బాదం పప్పులు మేధస్సును పెంచుతాయని మనందరికీ తెలుసు. అయితే, వీటిని తినే పద్ధతిలో చిన్న మార్పు చేయడం వల్ల రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. అందుకే మీరు ఎప్పుడైనా ఉడకబెట్టిన లేదా బ్లాంచ్ చేసిన బాదం పప్పులు తిన్నారా..? దీని వల్ల కలిగే ప్రయోజనాలు, వాటిని తయారు చేసే విధానం గురించి ఇక్కడ ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. బాదంను పొట్టు తీసి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. బ్లాంచ్డ్ బాదం అంటే ఏమిటి?: బాదం పప్పులను కొద్దిసేపు వేడి నీటిలో ఉడకబెట్టి, వాటి పొట్టును తొలగించడాన్నే బ్లాంచింగ్ అంటారు. ఈ పద్ధతి వల్ల బాదం పప్పులు మెత్తగా మారి, తినడానికి రుచిగా ఉంటాయి. బాదం పప్పులను ఉడకబెట్టడం వల్ల వాటిపై ఉండే పొట్టు సులభంగా విడిపోతుంది. ఈ పొట్టులో ఉండే టానిన్ అనే పదార్థం శరీరానికి పోషకాలు అందకుండా అడ్డుకుంటుంది. కాబట్టి బ్లాంచ్ చేసిన బాదం తినడం వల్ల శరీరానికి పూర్తిస్థాయిలో విటమిన్లు, ప్రోటీన్లు అందుతాయి. మెరుగైన జీర్ణక్రియ: బాదం పొట్టులో ఉండే టానిన్లు జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తాయి. ఉడకబెట్టిన బాదం పొట్టు లేకుండా ఉండటం వల్ల కడుపులో ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరగా జీర్ణమవుతాయి. చిన్నపిల్లలు, వృద్ధులకు ఇది ఉత్తమమైన పద్ధతి. ఉడకబెట్టిన బాదం పప్పులు జీర్ణం కావడానికి చాలా సులభంగా ఉంటాయి, ముఖ్యంగా జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. పోషకాల శోషణ: పొట్టు తీసిన బాదం తినడం వల్ల అందులోని విటమిన్ ఇ, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులను శరీరం త్వరగా గ్రహిస్తుంది. ఇది గుండె ఆరోగ్యానికి, రక్తపోటు నియంత్రణకు సహాయపడుతుంది. ఉడకబెట్టిన బాదంలోని యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు పెరుగుతాయని, ఇది చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా ఎంతో తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. వంటల్లో వినియోగం: బ్లాంచ్ చేసిన బాదంను మిక్సీ పట్టి బాదం పాలు లేదా స్వీట్లలో వాడటం వల్ల వంటకానికి మంచి రంగు, క్రీమీ టెక్చర్ వస్తుంది. నానబెట్టిన బాదం కంటే ఉడకబెట్టిన బాదం తింటే బాదంలోని అసలైన శక్తి శరీరానికి అందుతుందని నిపుణులు సూచిస్తున్నారు. మీరు బరువు తగ్గాలనుకున్నా లేదా మెదడు చురుగ్గా ఉండాలన్నా, ఈ పద్ధతిని ప్రయత్నించి చూడండి. తయారు చేసే విధానం: ఒక పాత్రలో నీటిని బాగా మరిగించండి. అందులో బాదం పప్పులను వేసి సరిగ్గా 60 నుండి 90 సెకన్ల పాటు ఉంచండి. వెంటనే వాటిని వడకట్టి, ఐస్ వాటర్ లేదా చల్లటి నీటిలో వేయండి. ఇప్పుడు మీ వేళ్లతో నొక్కితే పొట్టు సులభంగా వచ్చేస్తుంది.

# అల్జీమర్స్ ముప్పు ఆడవారికే ఎందుకు ఎక్కువ?



వయసు పైబడిన వారిలో కనిపించే అతిపెద్ద ఆరోగ్య సమస్య అల్జీమర్స్ అయితే, ఈ వ్యాధి పురుషుల కంటే మహిళల్లోనే ఎక్కువగా కనిపిస్తుండటం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అల్జీమర్స్ బాధితుల్లో మూడింట రెండు వంతులు మహిళలే ఉండటం గమనార్హం. అసలు దీనికి కారణాలు ఏంటి? సైన్స్ ఏం చెబుతోంది? మహిళల్లో హార్మోన్ల మార్పులు అల్జీమర్స్ ముప్పును పెంచుతాయి. ముఖ్యంగా మెనోపాజ్ సమయంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయిలు పడిపోతాయి. మెదడు కణాలను రక్షించడంలో ఈస్ట్రోజెన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ హార్మోన్ తగ్గడం వల్ల మెదడులో మార్పులు సంభవించి మతిమరుపుకు దారితీసే అవకాశం ఉంది. కొన్ని ప్రత్యేకమైన జన్యువులు మహిళలపైనే ఎక్కువ ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా ంఖూఇ-4 అనే జన్యువు ఉన్న మహిళల్లో, అదే జన్యువు ఉన్న పురుషుల కంటే అల్జీమర్స్ వచ్చే రిస్క్ చాలా ఎక్కువగా ఉన్నట్లు పరిశోధనల్లో తేలింది. సాధారణంగా పురుషుల కంటే మహిళలు ఎక్కువ కాలం జీవిస్తారు. అల్జీమర్స్ అనేది వయసుతో పాటు పెరిగే వ్యాధి. మహిళలు ఎక్కువ కాలం జీవించడం వల్ల వృద్ధాప్యంలో ఈ వ్యాధి బారిన పడే అవకాశాలు కూడా సహజంగానే పెరుగుతున్నాయి. మహిళల మెదడులో గ్లూకోజ్ వినియోగం, శక్తి ఉత్పత్తి ప్రక్రియలు పురుషుల కంటే భిన్నంగా ఉంటాయి. మెనోపాజ్ దశలో మెదడుకు అందే శక్తి తగ్గడం వల్ల అమిలాయిడ్ ప్లాక్స్ వంటి వ్యర్థాలు మెదడులో పేరుకుపోయి జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తాయి. అల్జీమర్స్ నుంచి తప్పించుకోవడానికి లేదా దాని తీవ్రతను తగ్గించడానికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు.దీనికోసం సరైన ఆహారం అవసరమని అంటున్నారు.మెదడు పనితీరును మెరుగుపరిచే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఆకుకూరలు తీసుకోవాలి.శారీరక శ్రమ మెదడుకు రక్త ప్రసరణను పెంచుతుంది.సుడోకు, పజిల్స్ పూర్తి చేయడం, కొత్త విషయాలు నేర్చుకోవడం ద్వారా మెదడును యాక్టివ్‌గా ఉంచాలి.డాక్టర్ల సలహాతో మెనోపాజ్ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అల్జీమర్స్ అనేది కేవలం వృద్ధాప్య సమస్య మాత్రమే కాదు, మహిళల విషయంలో ఇది హార్మోన్లు మరియు జన్యువుల కలయిక. అందుకే మహిళలు 40 ఏళ్ల నుంచే తమ మెదడు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం.

# టీ ఇలా తాగుతున్నారా?



చాలామందికి ఉదయం నిద్రలేవగానే వేడివేడి టీ కప్పుతో రోజును ప్రారంభించడం ఒక అలవాటు. ఆ ఛాయ్ పడకపోతే ప్రాణం లేవదని, బుర్ర పనిచేయదని అంటుంటారు. అయితే, పరగడుపున టీ తాగడం వల్ల మీ శరీరంలో కొన్ని ప్రతికూల శారీరక మార్పులు సంభవిస్తాయని మీకు తెలుసా? ఖాళీ కడుపుతో టీ తాగడం అనేది కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు, అది మీ జీర్ణవ్యవస్థను దెబ్బతీసే ప్రమాదకరమైన సంకేతం కూడా కావచ్చు. టీలో ఉండే కెఫీన్ శరీరానికి తక్షణమే ఉత్సాహాన్ని ఇస్తుందని మనం భావిస్తాం. కానీ, పరగడుపున దీనిని తీసుకోవడం వల్ల కడుపులో యాసిడ్ స్రావం ఒక్కసారిగా పెరుగుతుంది. దీనివల్ల అజీర్ణం, ఛాతీలో మంట మరియు కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ అలవాటును దీర్ఘకాలం పాటు కొనసాగిస్తే, కడుపు లోపల ఉండే సున్నితమైన పొర దెబ్బతిని, కడుపులో అల్సర్లు వచ్చే ప్రమాదం కూడా ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. డీహైడ్రేషన్: రాత్రంతా నిద్రపోయి ఉదయం లేవగానే మన శరీరం సహజంగానే కొంత డీహైడ్రేషన్‌కు గురై ఉంటుంది. టీకి మూత్రవిసర్జనను ప్రేరేపించే గుణం ఉండటం వల్ల, ఖాళీ కడుపుతో దీనిని తాగినప్పుడు శరీరంలోని ద్రవాలు మరింత తగ్గిపోతాయి. దీనివల్ల రోజు మొదట్లోనే తీవ్రమైన అలసట, నీరసం మరియు తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. చాలామంది తమకు టీ తాగకపోవడం వల్ల తలనొప్పి వస్తుందని భావిస్తారు, కానీ వాస్తవానికి టీ వల్ల కలిగే డీహైడ్రేషన్ కూడా ఒక కారణం కావచ్చు. ఉదయాన్నే లేవగానే టీకి బదులుగా ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడం అత్యంత ఉత్తమమైన అలవాటు. నీరు తాగడం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటకు వెళ్లిపోతాయి మరియు జీర్ణవ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఒకవేళ మీరు టీ తాగాలనుకుంటే, ఏదైనా అల్పాహారం లేదా భోజనం చేసిన తర్వాత తీసుకోవడం సురక్షితం. అప్పుడు ఆహారం కడుపులో ఉండటం వల్ల టీలోని కెఫీన్ నేరుగా కడుపు గోడలపై ప్రభావం చూపదు. చిన్నపాటి మార్పులే పెద్ద ఆరోగ్య ఫలితాలను ఇస్తాయి. టీలో అల్లం లేదా యాలకులు వంటి సహజ పదార్థాలు చేర్చుకోవడం మంచిదే అయినప్పటికీ, అది పరగడుపున తాగకపోవడమే శ్రేయస్కరం. ఉదయాన్నే నీటితో పాటు కొన్ని నానబెట్టిన బాదం పప్పులు లేదా వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల మీ శరీరానికి తగిన పోషణ లభిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం మీ ఉదయపు అలవాట్లను ఒక్కసారి పునరాలోచించుకోండి.

# దానిమ్మ తొక్కలను చెత్తలో పడేస్తున్నారా?



ఆయుర్వేదం ప్రకారం ప్రకృతిలో దొరికే ప్రతి వస్తువు ఒక ఔషధమే. ఈ క్రమంలో దానిమ్మ పండును పోషకాల గని అని పిలుస్తాం. కానీ పండు కంటే దాని తొక్కలోనే ఎక్కువ యాంటీఆక్సిడెంట్లు, మినరల్స్ ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. సాధారణంగా మనం దానిమ్మ పండును తిని, దాని తొక్కలను వేస్ట్ అని భావించి చెత్తబుట్టలో పారేస్తుంటాం. కానీ ఆయుర్వేదం, ఆధునిక పోషకాహార నిపుణుల ప్రకారం.. పండు కంటే దానిమ్మ తొక్కలోనే అత్యధిక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఇందులో ఉండే ఫినోలిక్ ఆమ్లం, ఫ్లేవనాయిడ్లు, టానిన్లు, యాంటీఆక్సిడెంట్లు మన శరీరానికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెరిసే చర్మం కోసం సహజమైన ఫేస్ ప్యాక్: ముఖంపై మొటిమలు, నల్లటి మచ్చలు లేదా గుల్లలతో బాధపడేవారికి దానిమ్మ తొక్క ఒక వరప్రసాదం. ఎండిన దానిమ్మ తొక్కల పొడిని కొద్దిగా గులాబీ నీటితో కలిపి పేస్ట్‌లా చేయండి. ఈ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ముఖానికి రాసుకుంటే, చర్మంపై ఉండే బ్యాక్టీరియా నశించి, చర్మం కాంతివంతంగా మారుతుంది. ఇది రసాయనాలు లేని సహజమైన సౌందర్య సాధనం. కడుపు సమస్యలకు చెక్: వేసవి కాలంలో వేధించే విరేచనాలు లేదా రక్తవిరేచనాల వంటి సమస్యలకు దానిమ్మ తొక్క పొడి అద్భుతంగా పనిచేస్తుంది. గ్లాసు మజ్జిగలో దానిమ్మ తొక్కల పొడిని, కొద్దిగా వేయించిన జీలకర్ర పొడిని కలిపి తాగాలి. ఇది కడుపులోని హానికరమైన బ్యాక్టీరియాను చంపి, పేగుల వాపును తగ్గిస్తుంది. జీర్ణక్రియను సమతుల్యం చేయడంలో ఇది కీలకంగా మారుతుంది. జుట్టు రాలడం - చుండ్రుకు పరిష్కారం: దానిమ్మ తొక్కలు జుట్టు కుదుళ్లను బలపరుస్తాయి. వీటిని జుట్టుకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గడమే కాకుండా చుండ్రు సమస్య నుండి శాశ్వత ఉపశమనం లభిస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. మొలల సమస్యకు ఆయుర్వేద విరుగుడు: మలబద్ధకం, మొలల సమస్యతో బాధపడేవారు ఆయుర్వేద నిపుణుల సలహా మేరకు దానిమ్మ పొడిని మజ్జిగతో కలిపి తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది.

# ఉపాధి కూలీల వేతలు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగానే కూలీల వేతనాలు చెల్లించకుండా వారిని మూడునెలలుగా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2.02 లక్షల మందికిపైగా ఉపాధి కూలీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉపాధి పనులు చేసిన కూలీలకు రూ.3.50 కోట్లకు పైగా బకాయిలను కేంద్రం చెల్లించాల్సి ఉంది. కనీస సౌకర్యాలు కల్పించకపోయినా మండుటెండలో పనులు చేస్తున్న ఉపాధి కూలీల పట్ల బీజేపీ ప్రభుత్వం కనీస కనికరం చూపటం లేదు. రోజువారీ పనులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న నిరుపేద కూలీలు వేతనాలు అందక అల్లాడిపోతున్నారు. కుటుంబం మొత్తం కడుపు నింపుకోలేక పస్తులు ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా 22 మండలాల్లోని 481 గ్రామ పంచాయతీల్లో 1.23 లక్షల జాబ్‌కార్డులు ఉండగా 2.02 లక్షల మంది ఉపాధి పనులకు హాజరవుతున్నారు. ఇతర ప్రాంతాలకు కూలీల వలసలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. గ్రామాల్లోనే కూలీలకు ఉపాధి కల్పించి ఆర్థిక భరోసానివ్వటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.. కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పథకం లక్ష్యాన్ని నీరుగార్చేలా అనేక కుట్రలు చేస్తున్నది. ఈ దశలోనే కూలీలకు వేతనాలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నది. దీంతో రోజూ కూలీపైనే ఆధారపడిన కార్మికులు వేతనాలు అందక పస్తులు ఉంటున్నారు. ఈ ఏడాది జనవరి 15వ తేదీ నుంచి కూలీల వేతన బకాయిలు చెల్లించకుండా తాత్సారం చేస్తుంది. ప్రస్తుతం వ్యవసాయ పనులు కూడా లేకపోవడంతో ఉపాధి పనులపైనే కూలీలు ఆధారపడ్డారు. ప్రతి ఇంటి నుంచి ఒక్కరైనా పనులకు హాజరవుతున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కూలీల సహనాన్ని కేంద్ర ప్రభుత్వం పరీక్షిస్తున్నది. చేసిన కష్టాన్ని గుర్తించి సకాలంలో కూలి చెల్లించకుండా వారి బతుకులకు కనీస భరోసానివ్వకుండా ఛిద్రం చేస్తున్నది. కొర్రీలతో నిర్వీర్యం

నిరుపేద కూలీల బతుకులకు భరోసానిచ్చే జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అనేక కొర్రీలతో నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నదని ప్రజా సంఘాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వాటా 10శాతం నుంచి ఏకంగా 40 శాతానికి పెంచిన కేంద్రం ఆర్థిక భరాన్ని తగ్గించుకుంది. అలాగే పని ప్రదేశాల్లో కనీస సదుపాయాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తూ ఖర్చులను కూడా తగ్గించుకుంది. కూలీలకు తాగునీటితో పాటు వసతి(నీడ), ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలి. అవేవీ కంటికి కనిపించటం లేదు. దీంతోపాటు ఈకేవైసీ పేరుతో కూలీల సంఖ్యను తగ్గించుకునేలా ప్రయత్నిస్తుంది. ఉపాధి చట్టం ప్రకారం చేసిన పనికి వేతనం 15 రోజుల్లోగా చెల్లించకుంటే పరిహారం అందించాలి. ఆ ఊసే తీయకుండా కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్నది. దీనివల్ల ఉపాధి పనులకు వెళ్లేందుకు కూలీలు ఆసక్తి చూపటం లేదు. జిల్లాకు ఈ ఏడాది జనవరి 15వ తేదీ నుంచి కూలీలకు వేతనాలు చెల్లించకుండా సుమారు రూ.3.50 కోట్లకు పైగా బకాయిపడినట్లు అంచనా. కూలీలను ఇబ్బందులకు గురిచేసి ఉపాధి పథకం నుంచి వేరే పనులకు మళ్లించే కుట్ర చేస్తుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కూలీల సంక్షేమం దృష్ట్యా బృహత్తర ఆలోచనతో అమలు చేస్తున్న ఉపాధి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

# నో స్టాక్..



**ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా తీవ్ర కొరత**
**పెట్రోల్, డీజిల్ కోసం జనం పడిగాపులు**
**బ్లాక్ మార్కెట్‌లో లీటర్ పెట్రోల్-300, డీజిల్- 280**
**మూతపడిన పెట్రోల్ బంకులు**

ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. ఏ బంకు చూసినా నో స్టాక్ బోర్డులే దర్శనమిస్తున్నాయి. శనివారం సాయంత్రం నుంచి పెట్రోల్, డీజిల్ కోసం జనం బంకుల చుట్టూ పరుగులు పెడుతున్నారు. అక్కడక్కడ కొద్దిపాటి స్టాక్ ఉన్న బంకుల వద్ద ఆటోలు, కార్లు, బైకుల యజమానులు ఇంధనం కోసం గంటలకొద్దీ వేచిచూస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్లపై ఆధారపడుతున్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవిలో వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్లకు డిమాండ్ ఉన్నప్పటికీ డీజిల్ లేకపోవడంతో కిరాయికి వెళ్లలేకపోతున్నామని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌పై చేస్తున్న యుద్ధం నేపథ్యంలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో దానికి అనుగుణంగా ఆయిల్ కంపెనీలు ధరలను పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా పశ్చిమబంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, అస్సాం రాష్ట్రాల్లో ఎన్నికల నేపథ్యంలో అక్కడ ఓట్లను రాబట్టుకునేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆయిల్ ధరలను పెంచేందుకు వెనకడుగు వేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రాల్లో డిమాండ్లకు తగిన విధంగా ఆయిల్ సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి. ఆయిల్ బంక్ యజమానులు బ్లాక్ మార్కెట్‌లో విక్రయించుకుని సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియడంతో డీలర్లు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**బ్లాక్ మార్కెట్‌లో పెట్రోల్, డీజిల్**

గత రెండురోజులుగా పెట్రోల్, డీజిల్ తీవ్ర కొరత నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అధికార యంత్రాంగం శ్రేష్టలుడిగి చూస్తున్నది. పెట్రోల్, డీజిల్‌ను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించే వ్యాపారులపై సైతం చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నది. బంక్‌లో ఉండాల్సిన పెట్రోల్, డీజిల్ బ్లాక్‌లో విక్రయించే వ్యాపారుల వద్దకు చేరి అమాంతం ఒక లీటర్ పెట్రోల్ ధర సుమారు 300, డీజిల్ ధర 280కి చేరింది. రోజువారి ఆటో, ఇతర ట్యాక్సీలు నడుపుకుని జీవనం కొనసాగించే సామాన్య ప్రజలపై ప్రభావం తీవ్రంగా పడుతున్నది. పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో డీజిల్ కొరత తీవ్రంగా వేధిస్తున్నది. సింగరేణి, నవభారత్, బీపీఎల్ కర్మాగారాలకు వెళ్లే భారీ వాహనాలకు డీజిల్ కొరత ఏర్పడింది.

**సరిపడా సరఫరా లేదు..**

ఆయిల్ సంస్థల స్టాక్ పాయింట్ల వద్ద స్టాక్ ఉన్నప్పటికీ డీలర్లకు సరిపడా సరఫరా చేయడం లేదు. యుద్ధం కారణంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయి. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచకపోవడంతో ఆయిల్ సంస్థలు తీవ్రంగా నష్టపోతున్నాయి. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన రాయితీలు చెల్లించకపోవడం కూడా ఒక కారణం. ఐదు రాష్ట్రాల ఎన్నికల కారణంగా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదు.

# భానుడి ఉగ్రరూపం

ఏప్రిల్ నెల చివరిలోనే ఉన్నాం.. ఇప్పటికే భానుడు భగ్గుమంటున్నాడు. రోజురోజుకూ ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఉదయం తొమ్మిది అయ్యిందంటే చాలు.. అమ్మో 'ఎండ' అనాల్సిన పరిస్థితి. గడపదాటి బయటకు రావాలంటేనే జనం జంకుతున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు రహదారులన్నీ నిర్మానుషంగా దర్శనమిస్తున్నాయి. ప్రధాన కూడళ్లు బోసిపోయి కనిపిస్తున్నాయి. పనుల కోసం తప్పక బయటకు వచ్చిన ప్రజలు డీహైడ్రేషన్‌కు గురై చల్లటి పానీయాల బాట పడుతున్నారు. కొబ్బరి నీళ్లు, పుచ్చకాయలు, మజ్జిగ వంటి పానీయాలకు మార్కెట్‌లో భారీ డిమాండ్ పెరిగింది. ఏసీలు, కూలర్ల కొనుగోలుకు జనం మొగ్గు చూపుతుండగా.. పేదోడి ఫ్రిజ్ అయిన చల్లటి కుండలకు గిరాకీ బాగా పెరిగింది. ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజలు తాళలేకపోతున్నారు. దీంతో ఏసీలు, కూలర్లు, టేబుల్ ఫ్యాన్లు, సీలింగ్ ఫ్యాన్లు కొనుగోలు చేస్తున్నారు. సాధారణంగా ఎండాకాలంలో వీటి కొనుగోళ్లు ఎక్కువగా ఉండటంతోపాటు ఆయా వస్తువుల ధరలు కూడా పెరుగుతాయి. ఐనప్పటికీ ప్రజలు ఏసీ, కూలర్ల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ఖమ్మం నగరంలోని ఏసీ, కూలర్ల షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. రోజురోజుకూ పెరుగుతున్న ఎండలకు తట్టుకోలేక ప్రజలు పనులను సైతం వాయిదా వేసుకుంటున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకురావడం లేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత వారం రోజుల నుంచి 39 నుంచి 41 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక సింగరేణి ప్రాంతాలైన కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు, సత్తుపల్లి ప్రాంతాల్లో వేడి తీవ్రత బాగా పెరిగింది.

**నిర్మానుషంగా రహదారులు..**



మధ్యాహ్నం ఒంటిగంట అయితే చాలు రహదారులు నిర్మానుషంగా దర్శనమిస్తున్నాయి. ఒకటీ రెండు వాహనాలు కనిపించినా ఎండను తట్టుకునేలా తెల్లటి వస్త్రాలను నెత్తికి కట్టుకొని ప్రయాణిస్తున్నారు. రాబోయే రోజుల్లో మరింతగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. వేసవి ఉక్కపోత జిల్లాలో జీవన విధానాన్ని పూర్తిగా అతలాకుతలం చేస్తుండగా ప్రజలు ఎండను తట్టుకునే ప్రయత్నంలో రోజువారీ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో బయటకు వెళ్లడం తగ్గించాలని, అత్యవసరమైతే తల, ముఖం, చేతులను కప్పుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తరచూ నీళ్లు తాగడం, మజ్జిగ, నిమ్మరసం వంటి దాహం తీర్చే పదార్థాలను స్వీకరించాలని చెబుతున్నారు.

## రేవంత్ రెడ్డి హృదయం ఉన్న మనిషా..
## కవిత వ్యాఖ్యలపై బాల్క సుమన్ కౌంటర్



ప్రజాస్వామ్య దేశంలో పార్టీలు పెట్టుకునే హక్కు ఎవరికైనా ఉందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. గతంలో పార్టీ పెట్టిన ఆల నరేంద్ర, నాగం జనార్దన్ రెడ్డి, దేవేందర్ గౌడ్, విజయశాంతి, షర్మిల పరిస్థితి ఏమిటో ప్రజలకు తెలుసని అన్నారు. కొత్త పార్టీ పెట్టిన కవిత ప్రతిపక్షాలపై అడ్డగోలు వ్యాఖ్యలు చేయడం దారుణమని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్‌ను ప్రశ్నించాలి కానీ.. ప్రతిపక్షాన్ని తిట్టడమేంటని మండిపడ్డారు. దీన్ని బట్టే ఆమె ఎవరికోసం పార్టీ పెట్టారో అర్థమవుతుందని చెప్పారు. కేసీఆర్‌ను మరమనిషి అని కవిత అనడం బాధాకరమని అన్నారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. సంక్షేమం అందించిన వ్యక్తి మరమనిషి అవుతారా అని నిలదీశారు. 70 లక్షల రైతులకు రూ.73వేల కోట్ల రైతుబంధు ఇచ్చినందుకు కేసీఆర్ మర మనిషా అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఎగ్గొట్టిన రేవంత్ హృదయం ఉన్న మనిషా అని మండిపడ్డారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన కేసీఆర్‌ను విమర్శించే అర్హత కవితకు లేదని స్పష్టం చేశారు. సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేసిన వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని బాల్క సుమన్ డిమాండ్ చేశారు. మంత్రి వివేక్ చెన్నూరు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**జగిత్యాల :** పట్టణంలోని శారదా విద్యా నిలయం పాఠశాలలో 1999--2000 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. నాటి సహపాఠులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం , హెడ్మాస్టర్ పునుగోటి నీరజాకుమారి రంగారావు పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాస కాలంలో పొందిన అనుభవాలను పంచుకుంటూ, గురువుల మార్గదర్శకత తమ జీవితాల్లో ఎంతగానో ఉపయోగపడిందని పేర్కొన్నారు. దాదాపు 24 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను నిర్వహిస్తూ పరస్పర సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. దీనస్థితిలో , ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న సహచర మిత్రులకు సహాయ, సహకారాలు అందించాలని నిర్ణయించారు.

## ఎకరాకు 32 క్వింటాళ్ల నిబంధనతో ఇబ్బందులు..
## మిగతా ధాన్యం ఎక్కడ
## విక్రయించాలని ప్రశ్నిస్తున్న రైతులు



**గంగాధర, ఏప్రిల్ 26:** ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులకు 32 క్వింటాళ్ల నిబంధన ఇబ్బందులు కలిగిస్తోంది. యాసంగి సీజన్ లో ఒక్కో ఎకరానికి దాదాపు 36 క్వింటాళ్ల దిగుబడి వస్తుండగా, ప్రభుత్వం ఎకరానికి 32 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తుండడంతో మిగిలిన ధాన్యం అమ్మడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక రైతుకు ఎకరానికి 36 క్వింటాళ్ల దిగుబడి వస్తుండగా, ఆన్లైన్లో ధాన్యం వివరాలు నమోదు చేసే సమయంలో 32 క్వింటాళు మాత్రమే తీసుకుంటోంది. దీంతో మిగిలిన 4 క్వింటాలను అమ్మడాని రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మిగిలిన ధాన్యాన్ని అమ్మడానికి ఇతర రైతులను ఆశ్రయించవలసి వస్తోందని వాపోతున్నారు. వర్షాకాలంలో దిగుబడి తక్కువగా వచ్చినా, యేసంగి మాత్రం దిగుబడి ఎక్కువగా వస్తుందని, దిగుబడికి అనుగుణంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల కోరారు. ప్రభుత్వం స్పందించి ఎకరానికి 32 క్వింటాళ్లకు బదులుగా 36 క్వింటాళ్ళు కొనుగోలు చేసి ఇబ్బందులను తీర్చాలని రైతులు కోరుతున్నారు.

## అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే.. మాజీ మంత్రి
## కొప్పుల ఈశ్వర్, కోరుకంటి చందర్

**లోక కల్యాణార్థం గోదావరిఖనిలో వైభవంగా చండీహోమం**

**కోల్ :** అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్-స్నేహలత దంపతులు పేర్కొన్నారు. గోదావరిఖని జవహర్ నగర్ లో గల శ్రీశ్రీశ్రీ జయదుర్గా దేవి ఆలయం 13వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయంలో లోక కల్యాణార్థం ప్రత్యేక చండీహోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ లు ముందుగా అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, మంగళహారతి, యజ్ఞం నిర్వహించారు. అనంతరం లోక కల్యాణార్థం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక చండీహోమం నిర్వహించారు. వేడుకలకు అశేష భక్తులు తరలిరాగా తీర్థ ప్రసాదాల వితరణ అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడారు. అత్యంత శక్తి స్వరూపిణి అమ్మ దయ రామగుండం నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణను సస్యశ్యామలం చేసిన తొలి సీఎం కేసీఆర్ పాలన మళ్లీ రాబోతుందని జోస్యం చెప్పారు. రెండేళ్లలోనే ప్రజలు కాంగ్రెస్ పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారంటే అతిశయోక్తి కాదన్నారు.

## బిజినెస్

### ముఖేశ్ అంబానీ ఇంటికి పాప్ సింగర్ రిహానా



ప్రముఖ పాప్ సింగ్ రిహానా భారత పర్యటనలో భాగంగా ముఖేశ్ అంబానీ ఇంటికి వచ్చారు. తన బృందంతో కలిసి అంబానీ కుటుంబాన్ని కలిశారు. అత్యంత సన్నిహితుల మధ్య స్పెషల్ డిన్నర్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిహానాకు ఇషా అంబానీ, శ్లోకా మెహతా, రాధికా మర్చంట్-అనంత్ అంబానీ దంపతులు ఆత్మీయ స్వాగతం పలికారు. భారతీయ నృత్యరీతులు, సంప్రదాయ కళలు, మన సంస్కృతికి సంబంధించిన విశేషాలను అంబానీ కుటుంబసభ్యులు రిహానాకు వివరించారు. ఇక రిలయన్స్ రిటైల్ సంస్థ భాగస్వామ్యంతో తన సొంత బ్యూటీ బ్రాండ్ ఫెంటీ బ్యూటీ ప్రమోషన్ కోసం రిహానా భారత్‌కు వచ్చారు. ఈ ఉత్పత్తులు ప్రస్తుతం తీరా సెఫోరా ప్లాట్‌ఫామ్‌ల్లో ప్రత్యేకంగా అందుబాటులో ఉంది.

### ఒక వ్యక్తి ఎన్ని లోన్స్ తీసుకోవచ్చు

ఈ రోజుల్లో ఇల్లు కొనాలన్నా?, భూములు కొనాలన్నా?, కారు కొనాలన్నా?, ఆఖరికి బైక్ కొనాలన్నా కూడా చాలామంది బ్యాంక్ నుంచి లోన్ తీసుకుంటారు. అయితే ఇక్కడ చాలామంది మనసులో మెదిలే ప్రశ్న.. ఒక వ్యక్తి ఎన్ని లోన్స్ తీసుకోవచ్చు?, దీనికి ఏమైనా పరిమితులు ఉన్నాయా? అని. దీనికి సమాధానం ఈ కథనంలో తెలుసుకుందాం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం.. ఒక వ్యక్తి ఇన్నిసార్లు మాత్రమే లోన్ తీసుకోవాలి? అనే విషయంపై ఎలాంటి నిబంధన లేదు. కాబట్టి ఒకటి, రెండు లేదా అంతకంటే ఎక్కువ లోన్స్ తీసుకోవచ్చు. అయితే లోన్ ఇవ్వాలా?, వద్దా అనేది.. సదరు బ్యాంక్ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మీకు లోన్ ఇచ్చేముందు.. ఏ బ్యాంక్ అయినా ముందుగా మీ డీఐఆర్ చెక్ చేస్తుంది. అంటే మీకు నెలకు వచ్చే ఆదాయం ఎంత?, అప్పటికే మీరు ఏదైనా ఈఎంఐ చెల్లిస్తున్నారా? అనే విషయాన్ని బ్యాంక్ గమనిస్తుంది. సాధారణంగా ఒక వ్యక్తికి వచ్చే ఆదాయంలో 35 శాతం ఈఎంఐ కోసం కేటాయించవచ్చు. ఉదాహరణకు ఒక వ్యక్తికి నెలకు రూ. లక్ష జీతం అనుకుంటే.. అందులో రూ.35000 ఈఎంఐ కోసం కేటాయించుకోవచ్చు. అంతకంటే ఎక్కువ ఈఎంఐ కోసం కేటాయిస్తే ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకునే బ్యాంక్ లోన్ ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉంటుంది. ఒకవేళా మీరు చెల్లించే లోన్ ఈఎంఐ నెలకు రూ.10వేలు మాత్రమే అయితే.. అలాంటి సందర్భంలో మీకు మరో లోన్ సులభంగా వస్తుంది. ఇక్కడ గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే?.. లోన్ ఇచ్చే బ్యాంక్ మీ సిబిల్ స్కోర్ కూడా చూస్తుంది. గతంలో ఎప్పుడైనా లోన్ తీసుకున్నారా?, దాన్ని చెల్లించడంలో ఏదైనా జాప్యం జరిగిందా? అనే విషయాలను కూడా బ్యాంకులు లేదా ఫైనాన్స్ సంస్థలు గమనిస్తాయి. ఒక వ్యక్తి ఒకటికంటే ఎక్కువ లోన్స్ తీసుకోకూడదనే రూల్ ఎక్కడా లేదు. కానీ ఎక్కువ లోన్స్ తీసుకుంటే మీ ఆర్థిక పరిస్థితి కష్టమవుతుంది. మీరు తీసుకునే లోన్ అప్పటికి ఉపశమనం కలిగించవచ్చు. భవిష్యత్తులో భారమవుతుంది. కాబట్టి ఒకటి కంటే ఎక్కువ లోన్స్ తీసుకునేవారు తప్పకుండా.. ఈ విషయాలను గుర్తుంచుకోవాలి. "అప్పు తప్పు కాదు.. కానీ అప్పు ఎక్కువైతే ముప్పు" తెస్తుంది.

# ఐటీలో ఉద్యోగాల కోత

**న్యూఢిల్లీ :** దేశీయ ఐటీ కంపెనీలు వ్యయ నియంత్రణ దిశగా అడుగులు వేస్తున్నాయి. గత మూడు ఆర్థిక సంవత్సరాలుగా భారతీయ టాప్-5 ఐటీ సంస్థలు అవకాశం ఉన్నప్పుడల్లా ఉద్యోగుల్ని తగ్గించుకోవడంపైనే దృష్టి సారించాయి. ఈ క్రమంలోనే గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఏకంగా 23,460 మంది ఉద్యోగుల్ని తొలగించింది. టెక్ మహీంద్రా సైతం 1,108 మందిని తీసేసినట్టు తాజా గణాంకాలు చెప్తున్నాయి. ఫలితంగా ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీ కంపెనీలు దాదాపు 18వేల మంది ఉద్యోగుల్ని నియమించుకున్నా.. టాప్-5 సంస్థల్లో నికరంగా ఉద్యోగులు సుమారు 7వేలు తగ్గినట్టే లెక్కల్లో తేటతెల్లమవుతున్నది.



**2023-24లో..**

2023-24 ఆర్థిక సంవత్సరంలో హెచ్‌సీఎల్ టెక్ మినహా మిగతా అగ్రశ్రేణి కంపెనీలు ఉద్యోగ నియామకాలకు బదులుగా తొలగింపులకే ప్రాధాన్యతనిచ్చాయి. ఇన్ఫోసిస్ దాదాపు 26వేలు, విప్రో 24,500కుపైగా, టీసీఎస్ 13వేలకుపైగా ఎంప్లాయిస్‌ను తీసేశాయి. టెక్ మహీంద్రా సైతం సుమారు 7వేల ఉద్యోగులపై వేటు వేసింది. ఫలితంగా ఆ ఏడాది ఆయా కంపెనీల్లో నికరంగా ఉద్యోగుల సంఖ్య ఇంచుమించు 70వేలు పడిపోయింది. హెచ్‌సీఎల్ టెక్ కూడా స్వల్పంగా 1,537 మందినే నియమించుకున్నది. అయితే 2024-25లో మాత్రం హెచ్‌సీఎల్ టెక్ మినహా టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రా ఉద్యోగుల్ని తీసుకున్నాయి. వీటి ఉద్యోగుల సంఖ్య ఆ ఏడాది దాదాపు 13వేలు పెరిగింది. హెచ్‌సీఎల్ టెక్ 4వేలకుపైగా ఉద్యోగుల్ని తొలగించింది. కాగా, ఈ 5 సంస్థలు 2022-23లో దాదాపు 84వేలు, 2021-22లోనైతే 2.73 లక్షలకుపైగా మందిని ఉద్యోగాల్లోకి తీసుకోవడం గమనార్హం.

**ఇదీ సంగతి..**


దేశీయ ఐటీ రంగ సంస్థలకు విదేశీ మార్కెట్‌లోని ప్రాజెక్టుల నుంచే ఎక్కువగా ఆదాయం వస్తుంది. అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, దీనికి తగ్గట్టుగా క్లెయింట్లు నెమ్మదిగా తీసుకుంటున్న నిర్ణయాలు.. వ్యాపారావకాశాలను దెబ్బతీస్తున్నాయి. రాబడులు క్షీణిస్తున్నాయి. ఇక ఏఐ వినియోగం పెరుగడం కూడా ఐటీ రంగంలో ఉద్యోగ నియామకాలను మందగించేలా చేస్తున్నదన్న అభిప్రాయాలు పరిశీలకుల నుంచి వినిపిస్తున్నాయి.

**59 లక్షలుగా ఉద్యోగులు**

బడా ఐటీ సంస్థలు ఉద్యోగ నియామకాలపై ఆచితూచి వ్యవహరిస్తున్నా.. ఓవరాల్‌గా దేశీయ ఐటీ ఇండస్ట్రీలో మాత్రం ఉద్యోగుల పెరుగుదలే కనిపిస్తున్నది. దీంతో ఇప్పటికైతే ఇది సానుకూల అంశంగానే చూడాల్సి వస్తున్నది. ఇక ఈ ఏడాది మార్చి ఆఖరు నాటికి 59 లక్షల ఐటీ ఉద్యోగులున్నట్టు నాస్కామ్ చెప్తున్నది. గడిచిన ఏడాది కాలంలో 1.4 లక్షలు పెరిగారు. అంతకుముందు ఏడాది కాలంలో 1.3 లక్షల ఉద్యోగులు పెరిగినట్టు ఈ సాఫ్ట్‌వేర్

# భారత్‌లో 20 ఏళ్లు.. ఉత్పత్తిలో కోటి!

సుజుకి మోటార్‌సైకిల్ ఇండియా.. భారతదేశంలో తన తయారీ కార్యకలాపాలను ప్రారంభించి 20 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఎప్పటికప్పుడు కొత్త వాహనాలను పరిచయం చేయడం, భవిష్యత్ మొబిలిటీ పరిష్కారాలపై నూతన దృష్టి సారించడం వంటివి చేయడం వల్ల కంపెనీ ప్రత్యర్థులకు సైతం గట్టి పోటీ ఇస్తోంది. సుజుకి మోటార్ కార్పొరేషన్ యొక్క అనుబంధ సంస్థ అయిన ఈ కంపెనీ.. మొత్తం 10 మిలియన్ల ద్విచక్ర వాహనాల ఉత్పత్తి మైలురాయిని దాటినట్లు అధికారికంగా ప్రకటించింది. స్థిరమైన వినియోగదారుల డిమాండ్.. నిరంతర ఉత్పత్తి ఆవిష్కరణల మద్దతుతో, గత నాలుగేళ్లలో తమ అమ్మకాలు రెట్టింపు అయ్యాయని సంస్థ వెల్లడించింది. సుజుకి మోటార్‌సైకిల్ ఇండియా ప్రస్తుతం పటిష్టమైన సరఫరాదారుల వ్యవస్థ మద్దతుతో, భారతదేశం అంతటా 1,200కు పైగా టచ్‌పాయింట్‌లతో కూడిన విస్తృత నెట్‌వర్క్‌ను నిర్వహిస్తోంది. భారతదేశంలో దీని ప్రయాణం 2006లో సుజుకి హీట్ 125 మరియు సుజుకి జీయస్ 125 వంటి మోటార్‌సైకిళ్లతో ప్రారంభమైంది. ఆ తర్వాత 2007లో సుజుకి యాక్సెస్ 125ను విడుదల చేశారు. ఈ మోడల్ అమ్మకాలలో కీలక పాత్ర పోషించి, 125సిసి స్కూటర్ విభాగాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి సహాయపడింది. కాలక్రమేణా..సుజుకి గిక్సర్ సిరీస్, సుజుకి వి-స్ట్రోమ్ ూశ వంటి మోటార్‌సైకిళ్లతో పాటు, సుజుకి బర్గ్‌మాన్ స్ట్రీట్, సుజుకి అవెనిస్ వంటి ఉత్పత్తులతో సుజుకి తన పోర్ట్‌ఫోలియోను మరింతగా ముందుకు తీసుకెళ్లాయి. సుజుకి హయబుసా, సుజుకి +ూశ-8= వంటి



దాని ప్రీమియం మోడళ్లు, వివిధ విభాగాలలో దాని ఉనికిని మరింత బలోపేతం చేశాయి.

# కోల్‌కతా వదల్లేదు

మొదట కోల్‌కతా నైట్‌రైడర్స్ చచ్చీ చెడీ 155 పరుగులు చేసింది. లఖ్‌నవూ అలవోకగా ఆ లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించింది. ఒక దశ వరకు ఆట సాగిన తీరు చూస్తే.. ఈ ఐపీఎల్‌లో అత్యంత బోరింగ్ మ్యాచ్‌ల్లో ఇదొకటనిపించింది. కానీ తర్వాత అనూహ్య మలుపులు తిరిగిన మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారి తీసి.. అందరి దృష్టినీ తనవైపు తిప్పుకుంది. పన్నెండేళ్ల కిందట కరీబియన్ లీగ్‌లో సూపర్ ఓవర్లో మెయిడెన్ వేసి సంచలనం సృష్టించిన సునీల్ నరైన్.. ఇప్పుడు ఐపీఎల్‌లో అద్భుతం చేశాడు. ఒక్క పరుగుకే రెండు వికెట్లు తీసి ఎల్‌ఎస్‌జీ ఓటమిని శాసించాడు. మ్యాచ్‌పై పూర్తిగా ఆశలు కోల్పోయిన స్థితిలో మేటి ఇన్నింగ్స్‌తో కోల్‌కతాకు పోరాడే స్కోరునందించిన రింకు అసలైన హీరో.

లఖ్‌నవూ: పేలవ ప్రదర్శన చేస్తోన్న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు వరుసగా అయిదో పరాభవం. ఆదివారం ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ సూపర్ ఓవర్లో లఖ్‌నవూపై నెగ్గింది. రింకు (83 నాటౌట్; 51 బంతుల్లో 7ఐ4, 5ఐ6) ఆదుకోవడంతో మొదట కోల్‌కతా 7 వికెట్లకు 155 పరుగులు చేసింది. మోసిన్ ఖాన్ (5/23) అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఛేదనలో తడబడ్డ లఖ్‌నవూ కూడా 20 ఓవర్లలో 8 వికెట్లకు సరిగ్గా 155 పరుగులే చేసింది. పంత్ (42; 38 బంతుల్లో 4ఐ4, 1ఐ6), మార్‌క్రమ్ (31) రాణించారు. స్కోర్లు సమం కావడంతో సూపర్ ఓవర్ తప్పలేదు. అక్కడ లఖ్‌నవూ పూర్తిగా తేలిపోయింది. అద్భుతంగా బౌలింగ్ చేసిన నరైన్ ఒక్క పరుగే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టి, లఖ్‌నవూ ఇన్నింగ్స్‌ను ముగించాడు. మొదటి బంతికి పూరన్‌ను ఔట్ చేసిన అతడు.. మూడో బంతికి మార్‌క్రమ్‌ను వెనక్కి పంపాడు. ఛేదనలో తొలి బంతికే రింకు ఫోర్ కొట్టడంతో విజయం కోల్‌కతా సొంతమైంది. 8 మ్యాచ్‌ల్లో ఇది కోల్‌కతాకిది రెండో విజయం. ఎల్‌ఎస్‌జీకిది మొత్తంగా ఆరో ఓటమి.

మోసిన్ ఖాన్ (5/23)




లఖ్‌నవూ తడబాటు: లక్ష్యం చిన్నదే అయినా ఛేదనలో లఖ్‌నవూ పరుగుల కోసం చెమటోడ్చింది. రెండో ఓవర్లోనే మార్ష్ ఔటయ్యాక.. మార్‌క్రమ్, కెప్టెన్ పంత్ నిలబడ్డారు. కానీ కేకేఆర్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో బ్యాట్ ఝుళిపించలేకపోయారు. 10 ఓవర్లు ముగిసే సరికి స్కోరు 63 మాత్రమే. సాధించాల్సిన రన్‌రేట్ దాదాపు పదికి చేరుకుంది. ఆ దశలో మార్‌క్రమ్‌ను గ్రీన్ ఔట్ చేశాడు. పేలవ ఫామ్‌ను కొనసాగిస్తూ పూరన్ (9) కూడా వెంటనే నిష్క్రమించడంతో ఎల్‌ఎస్‌జీ ఛేదన మరింత కష్టంగా మారింది. 15వ ఓవర్లకు స్కోరు 92/4. చివరి 5 ఓవర్లలో 64 పరుగులు చేయాల్సిన స్థితిలో ఎల్‌ఎస్‌జీపై ఒత్తిడి బాగా పెరిగిపోయింది. ఆపై ముకుల్ చౌదరి (1) ఇలా వచ్చి అలా వెళ్లాడు. కానీ ఆ స్థితిలో హిమ్మత్ (19) ఓ సిక్స్.. బదోని (24) రెండు సిక్స్‌లతో లఖ్‌నవూను రేసులో నిలిపారు. సాధించాల్సిన రన్‌రేట్ మరీ పెరిగిపోకుండా చూశారు. చివరి మూడు ఓవర్లలో లఖ్‌నవూకు 38 పరుగులు అవసరమయ్యాయి. అయితే ఊపు మీదున్న బదోనిని ఔట్ చేసిన వరుణ్.. 18వ ఓవర్లో 10 పరుగులిచ్చాడు. తర్వాతి ఓవర్లో అరోరా.. లిండ్ (8)ను వెనక్కి పంపి 11 పరుగులిచ్చాడు. ఆఖరి ఓవర్లో లఖ్‌నవూ 17 పరుగులు చేయాల్సిన స్థితిలో కేకేఆర్‌కే అవకాశాలు ఎక్కువ. కానీ ఆఖరి ఓవర్లో కార్తీక్ త్యాగి అత్యంత పేలవంగా బౌలింగ్ చేశాడు. తొలి బంతికి సింగిల్ వచ్చాక వరుసగా రెండు నోబాల్స్ వేశాడు. రెండో నోబాల్‌కు రెండు పరుగులు కూడా వచ్చాయి. 5 బంతుల్లో లఖ్‌నవూకు 12 పరుగులు అవసరం కాగా.. హిమ్మత్ ఓ బౌండరీ కొట్టి, తర్వాతి బంతికి వెనుదిరిగాడు. ఆ తర్వాతి రెండు బంతుల్లో ఒక్క పరుగే రావడంతో ఆఖరి బంతికి లఖ్‌నవూ ఏడు పరుగులు చేయాల్సిన పరిస్థితి. షమి (11 నాటౌట్) సిక్స్ బాదడంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. నరైన్ అద్భుత బౌలింగ్‌తో సూపర్ ఓవర్లో కేకేఆర్ పైచేయి సాధించింది.

ఆదుకున్న రింకు: అంతకుముందు కోల్‌కతా తేలిపోయింది. పేలవ బ్యాటింగ్‌ను కొనసాగించింది. మోసిన్ ఖాన్ ధాటికి బెంబేలెత్తిపోయిన ఆ జట్టు 31కే 4 వికెట్లు కోల్పోయింది. 11 ఓవర్లు ముగిసే సరికి 73/6తో నిలిచింది. ఆ దశలో కేకేఆర్ 150 దాటగలదని ఎవరూ అనుకోలేదు. కానీ రింకు సింగ్ ఆ జట్టును ఆదుకున్నాడు. ముఖ్యంగా ఆఖరి రెండు ఓవర్లలో చెలరేగిపోయాడు. షమి వేసిన ఇన్నింగ్స్ 19వ ఓవర్లో వరుసగా 6, 4, 4 దంచేసిన అతడు.. 20వ ఓవర్లో దిగ్వేశ్ రాఠి బౌలింగ్‌లో వరుసగా 6, 6, 6, 6 బాదేశాడు.

కోల్‌కతా ఇన్నింగ్స్: రహానె (సి) మార్‌క్రమ్ (బి) మోసిన్ ఖాన్ 10; సీఫర్ట్ (సి) ముకుల్ చౌదరి (బి) మోసిన్ ఖాన్ 0; రఘువంశీ అబ్‌స్ట్రక్టింగ్ ద ఫీల్డ్ 9; గ్రీన్ (సి) పంత్ (బి) మోసిన్ ఖాన్ 34; రోమన్ పావెల్ (సి) పంత్ (బి) మోసిన్ ఖాన్ 1; రింకు సింగ్ నాటౌట్ 83; అనుకుల్ రాయ్ (సి) బదోని (బి) మోసిన్ ఖాన్ 0; రమణ్‌దీప్ సింగ్ (సి) మార్ష్ (బి) లిండ్ 6; నరైన్ నాటౌట్ 4; ఎక్స్‌ట్రాలు 8 మొత్తం: (20 ఓవర్లలో 7 వికెట్లకు) 155; వికెట్ల పతనం: 1-3, 2-16, 3-27, 4-31, 5-73, 6-73, 7-93; బౌలింగ్: షమి 4-0-34-0; మోసిన్ ఖాన్ 4-1-23-5; ప్రిన్స్ యాదవ్ 4-0-24-0; దిగ్వేశ్ రాఠి 4-0-46-0; జార్జ్ లిండ్ 2-0-18-1; మార్‌క్రమ్ 2-0-9-0

# సుదర్శన్ గెలిపించెన్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్.. సాయి సుదర్శన్ సెంచరీ కొట్టాడు.. గుజరాత్ భారీ స్కోరు చేసింది. కానీ ఆర్సీబీ మ్యాచ్‌ను ఎగరేసుకుపోయింది. సుదర్శన్ మళ్లీ కొట్టాడు. ఈసారి ఛేదనలో జట్టును గెలిపించే ఇన్నింగ్స్ ఆడాడు. మందకొడిగా ఉన్న పిచ్‌పై రబాడ విజృంభణతో చెన్నై అతి కష్టం మీద 158 పరుగులు చేస్తే.. అదే పిచ్‌పై లోకల్ బాయ్ సుదర్శన్ అదిరే ఇన్నింగ్స్‌తో టైటాన్స్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ గెలుపుతో గుజరాత్ 8 పాయింట్లతో అయిదో స్థానానికి చేరింది. ఈ సీజన్లో పడుతూ లేస్తూ సాగుతున్న చెన్నై.. 8 మ్యాచ్‌ల్లో 5 ఓడి, 6 పాయింట్లతో ఆరో స్థానంలో కొనసాగుతోంది.



గుజరాత్ టైటాన్స్ గాడిలో పడింది. వరుసగా రెండు ఓటముల తర్వాత ఓ విజయాన్ని అందుకుంది. ఆదివారం ఆ జట్టు 8 వికెట్ల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్‌ను చిత్తు చేసింది. మొదట చెన్నై 7 వికెట్లకు 158 పరుగులు చేసింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (74 నాటౌట్; 60 బంతుల్లో 6ఐ4, 4ఐ6) టాప్ స్కోరర్. రబాడ (3/25) అదిరే ప్రదర్శన చేయగా.. అర్షద్ ఖాన్ (2/43), సిరాజ్ (1/23) కూడా ప్రత్యర్థి పతనంలో పాలుపంచుకున్నారు. సాయి సుదర్శన్ (87; 46 బంతుల్లో 4ఐ4, 7ఐ6) మెరుపులతో గుజరాత్ 16.4 ఓవర్లలో 2 వికెట్లే కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. శుభ్‌మన్ గిల్ (33; 23 బంతుల్లో 1ఐ4, 3ఐ6), బట్లర్ (39 నాటౌట్; 30 బంతుల్లో 4ఐ4, 1ఐ6) రాణించారు.

గుజరాత్ కష్టపడకుండా..: ఛేదనలో గుజరాత్ అదరగొట్టింది. గత మ్యాచ్‌లో బెంగళూరుపై సెంచరీ చేసిన సాయి సుదర్శన్ మరోసారి సత్తా చాటాడు. ఇంకో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ అండతో గట్టి పునాది వేసిన సుదర్శన్.. ఆపై బట్లర్ తోడుగా గుజరాత్‌ను విజయపథంలో నడిపించాడు. ఇన్నింగ్స్‌ను ధాటిగా ఆరంభించింది మాత్రం శుభ్‌మనే. హొసీన్ వేసిన తొలి ఓవర్లో 6, 4 బాదిన గిల్.. ఆ తర్వాత ఓవర్టన్ (3వ ఓవర్)కు సిక్స్ రుచి చూపించాడు. ఇదే ఓవర్లో సుదర్శన్ కూడా ఓ సిక్స్ బాదడంతో పవర్ ప్లే ఆఖరికి గుజరాత్ 55/0తో నిలిచింది. కుదురుకున్న గిల్‌ను నూర్ అహ్మద్ ఔట్ చేసినా.. గుజరాత్ ఏమీ తగ్గలేదు. సుదర్శన్, బట్లర్ ప్రశాంతంగా ఆడుతూ లక్ష్యాన్ని కరిగించారు. ఇదే క్రమంలో సుదర్శన్ 33 బంతుల్లో అర్ధసెంచరీ అందుకున్నాడు. తర్వాత అతను మరింత ధాటిగా ఆడాడు. హొసీన్, గుర్జాప్‌నీత్ ఓవర్లలో రెండేసి సిక్స్‌లు బాది జీటీని విజయానికి మరింత చేరువ చేశాడు. హొసీన్ వేసిన 17వ ఓవర్లో బ్రెవిస్ పట్టిన ఓ మెరుపు క్యాచ్‌కు సుదర్శన్ వెనుదిరిగినా.. అదే ఓవర్లో బట్లర్ ఓ సిక్స్ బాది ఛేదనను పూర్తి చేశాడు. 20 బంతులు మిగిలుండగానే గుజరాత్ గెలిచింది.

రబాడ 3/25

చెన్నై ఆపసోపాలు!: 3 ఓవర్లకు 21/0.. 6 ఓవర్లకు 28/3.. 20 ఓవర్లకు 158/7.. ఇదీ అంతకుముందు చెన్నై ఇన్నింగ్స్ సాగిన తీరు. తక్కువ స్కోరుకే ఆలౌట్ అయ్యేలా కనిపించిన ఆ జట్టును రుతురాజ్ ఆదుకున్నాడు. ఈ సీజన్లో ఒక్క పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయిన అతడు.. గుజరాత్‌పై ఆఖరిదాకా నిలిచి చెన్నై ఓ పోరాడే స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. తొలి 3 ఓవర్లలో మెరుగ్గానే ఆడిన చెన్నై.. ఆ తర్వాత రెండు ఓవర్ల వ్యవధిలో 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో చిక్కుకుంది. గత మ్యాచ్‌లో సెంచరీతో జట్టు విజయంలో కీలకమైన సంజు శాంసన్ (11)తో పాటు సీజన్లో తొలి మ్యాచ్ ఆడిన ఉర్విల్ పటేల్ (4)లను రబాడ ఒకే ఓవర్లో ఔట్ చేశాడు. తర్వాత సర్ఫరాజ్ డకౌట్ అయ్యాడు. ఈ వికెట్ సిరాజ్ ఖాతాలో చేరింది. పవర్ ప్లే ఆఖరికి చెన్నై 28/3తో నిలిచింది. ఈ స్థితిలో రుతురాజ్ జట్టును ఆదుకున్నాడు. శివమ్ దూబె (22) సాయంతో ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. కుదురుకున్నాక వీళ్లిద్దరూ కాస్త ధాటిగా ఆడడంతో 15 ఓవర్లకు 96/4తో చెన్నై కోలుకుంది. దూబె, కార్తీక్ శర్మ (15) ఔటైనా.. ఒవర్టన్‌తో కలిసి రుతురాజ్ పోరాటాన్ని కొనసాగించాడు. ఈ క్రమంలో రుతురాజ్ 49 బంతుల్లో అర్ధసెంచరీ చేశాడు. ఆఖరి ఓవర్లో అతను 3 ఫోర్లు కొట్టడంతో చెన్నై 160కి సమీపంగా స్కోరు చేయగలిగింది. చివరి 8 ఓవర్లలో సీఎస్కే 107 పరుగులు రాబట్టింది.

చెన్నై ఇన్నింగ్స్: శాంసన్ (సి) బట్లర్ (బి) రబాడ 11; రుతురాజ్ నాటౌట్ 74; ఉర్విల్ పటేల్ (సి) హోల్డర్ (బి) రబాడ 4; సర్ఫరాజ్ ఖాన్ (సి) బట్లర్ (బి) సిరాజ్ 0; బ్రెవిస్ (సి) గిల్ (బి) సుతార్ 2; శివమ్ దూబె (బి) అర్షద్ 22; కార్తీక్ శర్మ (సి) హోల్డర్ (బి) రబాడ 15; ఒవర్టన్ (సి) షారుక్ (బి) అర్షద్ 18; అకీల్ హొసీన్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 12; మొత్తం: (20 ఓవర్లలో 7 వికెట్లకు) 158
వికెట్ల పతనం: 1-21, 2-25, 3-26, 4-37, 5-96, 6-122, 7-143
బౌలింగ్: సిరాజ్ 4-0-23-1; రబాడ 4-0-25-3; మానవ్ సుతార్ 3-0-22-1; హోల్డర్ 4-0-22-0; అర్షద్ ఖాన్ 4-0-43-2; రషీద్ ఖాన్ 1-0-21-0


గుజరాత్ ఇన్నింగ్స్: సాయి సుదర్శన్ (సి) బ్రెవిస్ (బి) హొసీన్ 87; శుభ్‌మన్ గిల్ (స్టంప్డ్) శాంసన్ (బి) నూర్ అహ్మద్ 33; బట్లర్ నాటౌట్ 39; సుందర్ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 2; మొత్తం: (16.4 ఓవర్లలో 2 వికెట్లకు) 162; వికెట్ల పతనం: 1-58, 2-155
బౌలింగ్: అకీల్ హొసీన్ 3.4-0-46-1; అన్షుల్ కాంబోజ్ 3-0-16-0; జేమీ ఒవర్టన్ 2-0-28-0; గుర్జాప్‌నీత్ సింగ్ 3-0-36-0; నూర్ అహ్మద్ 4-0-29-1; శివమ్ దూబె 1-0-7-0



## అది స్త్రీకి దేవుడు ఇచ్చిన హక్కు

'పిల్లల్ని కనడానికి పెళ్లే అవసరం లేదు. ఒక ప్రాణానికి జన్మనివ్వాలనే కోరికను సామాజిక హోదాతో ముడిపెట్టాల్సిన అవసరం లేదు' అంటూ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చేసింది సహజనటి నిత్యామీనన్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పెళ్లి గురించి ఆమె మాట్లాడిన మాటలు ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి. 'నేను పెళ్లికి వ్యతిరేకం కాదు. కానీ కొందరు పెళ్లి లేనిదే జీవితమే వ్యర్థం అన్నట్టు మాట్లాడుతుంటారు. వారికి నేను వ్యతిరేకం. మరో జీవికి జన్మనివ్వడం అనేది జన్మతహః స్త్రీకి భగవంతుడిచ్చిన హక్కు. దానికి పెళ్లితో ప్రమేయం లేదు. తల్లి కావాలనుకోవడం పూర్తిగా వ్యక్తిగత నిర్ణయం' అని పేర్కొన్నది నిత్యామీనన్.


## పోలీస్‌ఆఫీసర్ తిరుపతి తడాఖా



సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రలుగా రూపొందుతున్న థ్రిల్లర్ మూవీ 'కామాఖ్య'. అభినయ కృష్ణ దర్శకుడు. వడ్డేపల్లి శ్రీవాణీనాథ్‌ర, యశ్వంత్ రాజ్ నిర్మాతలు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉన్నది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. ఇందులో సముద్రఖని 'తిరుపతి' అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. ఆదివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాలోని ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. పోలీస్ ఆఫీసర్ తిరుపతిగా అద్భుతమైన స్క్రీన్ ప్రెజన్స్‌తో సముద్రఖనిని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఆనంద్, శరణ్య ప్రదీప్, వైష్ణవ్, ధనరాజ్, రాఘవ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రమేశ్ కుశేందర్‌రెడ్డి, సంగీతం: గ్యాని, నిర్మాణం: మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ ప్రై.లిమిటెడ్.

## మంగాపురం బాలు

సూపర్‌స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని తెరంగేట్రం చేస్తున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. డా.మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. రషా తడానీ కథానాయిక. ఆర్‌ఎక్స్ 100, మంగళవారం చిత్రాల ఫేం అజయ్ భూపతి దర్శకత్వంలో పి.కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అగ్రనిర్మాత సి.అశ్వనీదత్ సమర్పకుడు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉన్నది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో యాక్టర్ బ్రహ్మాజీ 'బాలు' అనే ఓ కీలకమైన పాత్ర పోషిస్తున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సినిమాలోని ఆయన ఫస్ట్‌లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. మైక్ పట్టుకొని హ్యాపీ వైబ్‌లో కనిపిస్తున్న బ్రహ్మాజీని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఇందులో ఆయన పోషిస్తున్న బాలు పాత్ర ప్రేక్షకుల్ని పక్కాగా ఎంటర్‌టైన్ చేస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఈచిత్రానికి కెమెరా: జయకృష్ణ ఐఎస్‌సీ, సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, నిర్మాణం: చందమామ కథలు



## ఊహకందని కలయిక?



'అఖండ 2' తర్వాత బోయపాటి శ్రీను ఏ హీరోతో సినిమా చేస్తారు? అనేది ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. బన్నీతో బోయపాటి సినిమా ఉంటుందనే వార్త కూడా మీడియా సర్కిల్స్‌లో వినిపించింది. అయితే.. బన్నీ ప్రస్తుతం అట్లీ సినిమాతో బిజీగా ఉన్నారు. వచ్చే ఏడాది దాకా ఆయన దొరకడం కష్టం. మిగతా స్టార్ హీరోలు కూడా వారివారి ప్రాజెక్టులతో బిజీబిజీగా ఉన్నారు. దాంతో బోయపాటి తన నెక్స్ట్ సినిమాను ఎవరితో చేస్తారు? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఈ నేపథ్యంలో ఎవరూ ఊహించని విధంగా, తెలుగు ప్రేక్షకులకు ఇష్టుడైన కోలీవుడ్ హీరో కార్తీతో బోయపాటి సినిమా చేయనున్నట్టు ఇండస్ట్రీ వర్గాల్లో ఓ వార్త వెలుగు చూసింది. కాన్సెప్ట్ ఓరియెంటెడ్ ఎంటర్‌టైనర్లను ఎక్కువగా చేసే కార్తీ.. బోయపాటి సినిమా చేస్తే అది నిజంగా ఆడియన్స్‌కి సర్‌ప్రైజే. కార్తీ కూడా ఓ కొత్త ప్రయత్నం చేసినట్టే. మరి ఈ వార్తలో నిజం ఎంత ఉందో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

## లెజెండరీ సింగర్ బయోపిక్‌లో?

ప్రస్తుతం రుక్మిణీ వసంత్‌కి మహర్దశ నడుస్తున్నది. పానిండియా బ్లాక్‌బస్టర్ 'కాంతార 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నది ఈ కన్నడ కస్తూరి. ప్రస్తుతం 'ఎన్టీఆర్‌నీల్' చిత్రంలో కథానాయికగా నటిస్తూ బిజీగా ఉన్నది. తాజా సమాచారం ప్రకారం ఈ అందాలభామకు మరో అద్భుతమైన అవకాశం వరించిందని ఇన్‌సైడ్ టాక్. వివరాల్లోకెళ్తే.. మహాగాయని ఎమ్మెస్ సుబ్బులక్ష్మి బయోపిక్ తెరకెక్కించేందుకు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి సన్నాహాలు చేసుకుంటున్న విషయం విదితమే. ఇందులో సుబ్బులక్ష్మి పాత్రను సాయిపల్లవి పోషిస్తున్నదని వార్తలు కూడా వచ్చాయి. అయితే.. తాజా సమాచారం ప్రకారం సాయిపల్లవి స్థానాన్ని రుక్మిణీవసంత్ రీప్లేస్ చేసిందట. సూపర్‌స్టార్‌డమ్ ఉన్న సాయిపల్లవి కంటే, ఎలాంటి ఇమేజ్ లేని రుక్మిణీ వసంత్ అయితే.. ఆ పాత్రకు సరైన న్యాయం జరుగుతుందని దర్శకుడు గౌతమ్ తిన్ననూరి భావించారట. అందుకే.. ఆ పాత్ర కోసం ఇటీవలే రుక్మిణీ వసంత్‌ని ఆయన కలిసినట్టు తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌పై అధికారికంగా క్లారిటీ ఇంకా రావాల్సివుంది.



## అసాధారణ పరిస్థితుల్లో చిక్కుకున్న సామాన్యుడి కథ



'దర్శకుడు విఘ్నేష్‌రాజా గొప్ప సినిమా తీశాడు. అతని పేరు భవిష్యత్‌లో బాగా వింటారు. అసాధారణ పరిస్థితుల్లో చిక్కుకున్న ఓ సామాన్యుడి కథ ఇది. నిర్మాత సపోర్ట్ వల్లే సినిమా బాగా వచ్చింది. నమిత ప్రతిభ గల నటి. కెమెరా ముందు విశ్వరూపం చూపించింది. మంచి నటీనటులు ఇందులో భాగమయ్యారు. జీవి ప్రకాశ్ అద్భుతమైన పాటలు ఇచ్చాడు. గ్లోబల్‌గా నచ్చే కాన్సెప్ట్ ఇది. ఏప్రిల్ 30న వస్తుంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి ' అని తమిళ అగ్ర నటుడు ధనుష్ అన్నారు. ఆయన హీరోగా రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'కర'. మమితాబైజు కథానాయిక. విఘ్నేష్ రాజా దర్శకుడు. ఐషరీ కె.గణేశ్ నిర్మాత. ఈ నెల 30న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ధనుష్ మాట్లాడారు. అతిథిగా విచ్చేసిన సాయిదుర్గతేజ్ మాట్లాడుతూ 'గొప్ప టీమ్ పనిచేసిన ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని నా నమ్మకం. నటుడిగా నాకు ధనుష్ ఆదర్శం. ఈ సినిమాలో ఆయన అద్భుతంగా నటించినట్టు ట్రైలర్ చెబుతున్నది. అందరితోపాటు నేనూ ఈ సినిమాకోసం ఎదురుచూస్తున్నా. ఆల్‌ది బెస్ట్ 'కర' టీమ్' అని సాయిదుర్గతేజ్ అన్నారు. కె.ఎస్.రవికుమార్, కుష్మిత గణేశ్ తదితర చిత్రబృందంతోపాటు దర్శకులు వెంకీ అట్లూరి, బుచ్చిబాబు సానా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,